# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 218 శుక్రవారం 17- 04 - 2026 పేజిలు : 4 వెల. 2/-

Printed by Guntur, Prakasam, Krishna , Circulated From Guntur, Prakasam, Krishna , Kakinada, Anantapur, NTR, Ongole, Visakapatnam, Eluru, Telangana



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349



ముఖ్య ప్రకటనలు

మీ ఇంట వివాహాది శుభకార్యములు
మీ పెళ్లిరోజు, పుట్టినరోజు మరియు
మీ వ్యాపార ఇతర కార్యముల కొరకు మా పత్రికలో
అతి తక్కువ ధరలకు ప్రకటనలు వేయబడును.
ఇతర వివరముల కొరకు
క్రైం కౌంటర్ దినపత్రిక ఉమ్మడి రాష్ట్రం కార్యాలయం
సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్

Ph.No: 98497 07349


# ఈ రాజ్యాంగ సవరణ బిల్లు
# దేశ చరిత్రలోనే గొప్పది

**ఇంటర్నెట్ డెస్క్:** పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. దేశ చరిత్రలో ఇదో కీలక ఘట్టమని ఈ సందర్భంగా మోదీ వ్యాఖ్యానించారు. కాలానుగుణంగా మనం కూడా మారాలన్నారు. వాస్తవానికి ఈ బిల్లును 30 ఏళ్ల క్రితమే ఆమోదించాల్సిందని చెప్పుకొచ్చిన ఆయన.. ఇది దేశ చరిత్రలోనే గొప్ప బిల్లు అని అభిప్రాయపడ్డారు. ఈ బిల్లును ఆమోదించడం ప్రస్తుత పార్లమెంట్‌కు ఓ కీలక సువర్ణావకాశమని ఈ సందర్భంగా మోదీ పేర్కొన్నారు. 'దేశానికి సరికొత్త దిశను సూచించే ప్రయత్నం చేస్తున్నాం. దేశంలోని సగం జనాభాకు అధికారం ఇవ్వడం అద్భుత ఘట్టం. వికసిత్ భారత్ అంటే మౌలిక వసతుల కల్పనే కాదు.. మహిళలకు అధికారం ఇవ్వడం కూడా. వికసిత్ భారత్‌లో మహిళల భాగస్వామ్యమే లక్ష్యం. మహిళలకు అధికారమిస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారు. మహిళలకు నిర్ణయాధికారం ఇవ్వడమే మా లక్ష్యం. ఇందులో ఎలాంటి రాజకీయ ప్రయోజనాలు లేవు. ఈ విషయంలో విపక్షాలను మహిళలు ఎప్పటికీ క్షమించరు' అని ప్రధాని చెప్పుకొచ్చారు.

'పంచాయతీల్లో రిజర్వేషన్లకు అందరూ అంగీకరించారు. లోక్‌సభలో మాత్రం బిల్లును అడ్డుకుంటున్నారు. ఈ బిల్లుకు మద్దతిచ్చే రాజకీయ పార్టీలకే మనుగడ ఉంటుంది. 30 ఏళ్లలో ఇదే అంశం రుజువైంది. మహిళల్లో రాజకీయ చైతన్యం పెరిగింది. అత్యున్నత చట్టసభల్లోనూ భాగస్వామ్యం కోరుతున్నారు. చీపురు పనికాదు.. పార్లమెంట్‌లో సీట్లు అడుగుతున్నారు. ఇప్పుడు బిల్లును వ్యతిరేకించిన వారిని మహిళలే శిక్షిస్తారు' అని మోదీ పేర్కొన్నారు.

**అన్ని పార్టీలు మద్దతివ్వండి..**

ప్రస్తుతానికి 33 శాతం రిజర్వేషన్లు అమలుచేయనివ్వండని.. ఆ తర్వాత ఓబీసీ, ఇతర వర్గాల కోటాపై ఆలోచిద్దామని పార్లమెంట్ వేదికగా మోదీ కోరారు. 'పార్లమెంట్‌పై నాకు నమ్మకం ఉంది. అత్యంత వెనుకబడిన వర్గానికి చెందిన నాకు ప్రధాని పదవి దక్కింది. తప్పకుండా ఓబీసీలకు న్యాయం చేస్తాం. మహిళా రిజర్వేషన్‌కు రాజకీయ రంగు పులమొద్దు. ఈ బిల్లు రాజకీయ పార్టీల కోసం కాదు.. మహిళల కోసమే. వారు తమ హక్కుల కోసం 30 ఏళ్లుగా పోరాడుతున్నారు. తమ శక్తి నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ బిల్లు వెనుక ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదు. ఈ విషయంలో రాజకీయం చేయొద్దు. రిజర్వేషన్లు మహిళల హక్కు. 2029లో రిజర్వేషన్లు అమలు చేయకపోతే మహిళలకు అన్యాయం జరిగినట్టవుతుంది. వికసిత్ భారత్ సాధనలో మహిళలదే కీలక పాత్ర. ఇప్పటికైనా మహిళా రిజర్వేషన్ ఆలస్యం కాకూడదు. దీనికి అన్ని పార్టీలు




మద్దతు ఇవ్వాలి' అని ప్రధాని పిలుపునిచ్చారు.

**తప్పుడు ప్రచారం వద్దు..**

'దేశమంతా ఒక్కటే.. ప్రాంతీయ భేదాలు ఉండకూడదు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అన్ని ప్రాంతాలూ సమానమే. ఉత్తర భారతం, దక్షిణ భారతం అనే తేడా మాకు లేదు. చిన్న రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయం జరగదు. దేశాన్ని ముక్కలు చేసే అధికారం మనకు లేదు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై నాకు ఎలాంటి క్రెడిట్ అవసరం లేదు. అన్ని పార్టీలకు ధన్యవాదాలు తెలుపుతూ రేపు(శుక్రవారం) ప్రకటన చేస్తా. నా స్వార్థం కోసం బిల్లు అంటూ తప్పుడు ప్రచారం చేయవద్దు' అని మోదీ తన ప్రసంగంలో వివరించారు.





## ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో ఢీకొన్న ఆకాశ ఎయిర్ -
# స్పైస్‌జెట్ విమానాలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఇవాళ (గురువారం) ఒక పెను ప్రమాదం త్రుటిలో తప్పింది. రన్‌వేపై ట్యాక్సీయింగ్ చేస్తున్న సమయంలో ఆకాశ ఎయిర్ స్పైస్‌జెట్ కు చెందిన రెండు విమానాలు ఒకదానికొకటి ఢీకొన్నాయి.

విమానాశ్రయ వర్గాల సమాచారం ప్రకారం, ఈ ఘటన విమానాలు టేకాఫ్‌కు సిద్ధమవుతున్న సమయంలో చోటుచేసుకుంది. ఈ ఘటనలో స్పైస్‌జెట్ విమానం కుడి వైపు వింగ్లెట్ దెబ్బతినగా, పార్క్ చేసి ఉన్న ఆకాశ ఎయిర్ విమానం యొక్క వెనుక భాగం దెబ్బతిన్నట్లు తెలుస్తోంది.

అదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో ప్రయాణికులకు కానీ, విమాన సిబ్బందికి కానీ ఎటువంటి గాయాలు కాలేదు. అందరూ సురక్షితంగా ఉన్నారని అధికారులు వెల్లడించారు. ఈ ఘటనపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ తీవ్రంగా స్పందించింది. రన్‌వేపై విమానాల కదలికల విషయంలో ఎక్కడ లోపం జరిగిందనే అంశంపై ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించింది. గ్రౌండ్ కంట్రోల్ సిబ్బంది లేదా పైలట్ల పొరపాటు ఉందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

ఈ ప్రమాదం కారణంగా రెండు విమాన సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేశారు. ప్రయాణికులను మరో విమానంలో పంపించేందుకు ఆయా ఎయిర్‌లైన్స్ ఏర్పాట్లు చేశాయి. ఈ హఠాత్‌పరిణామంతో ఎయిర్‌పోర్ట్‌లో కాసేపు గందరగోళం నెలకొంది. రన్‌వేపై ఇలా విమానాలు ఢీకొనడం భద్రతా పరంగా పెద్ద లోపంగా భావిస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# స్వీయ జనగణనలో
## వివరాలను నమోదు చేసుకున్న సీఎం చంద్రబాబు



**అమరావతి, ఏప్రిల్ 16 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వీయ జనగణనలో తన వివరాలను నమోదు చేసుకున్నారు. జనగణన ప్రక్రియలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. హౌస్ లిస్టింగ్- హౌస్ సెన్సెస్ కార్యక్రమంలో భాగంగా ఆన్ లైన్ ద్వారా వివరాల నమోదు ప్రక్రియ గురువారం ప్రారంభమైంది. ంవ.ఏవఅంబం.స్త్రశీజ.ఱఅ వెబ్ సైట్ ద్వారా ముఖ్యమంత్రి వివరాలను నమోదు చేసుకున్నారు. మొత్తం 33 ప్రశ్నలతో కూడిన ఈ సెల్ఫ్

2 లో



2 లో

# పవనన్నకు
## హృదయపూర్వక ధన్యవాదాలు: మంత్రి లోకేశ్

# ఏపీకి 38.. తెలంగాణకు 26..
## తెలుగు రాష్ట్రాల్లో పెరగనున్న లోక్‌సభ స్థానాలు..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** లోక్‌సభలో మహిళల రిజర్వేషన్ బిల్లుతో పాటు డీలిమిటేషన్ అంశంపై తీవ్ర చర్చ జరుగుతున్న వేళ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక ప్రకటన చేశారు. దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతుందనే ప్రచారం తప్పని, డీలిమిటేషన్ వల్ల ఆ రాష్ట్రాలకు తగిన రీతిలో సీట్లు పెరుగుతాయని వివరించారు. డీలిమిటేషన్‌పై విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని, దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి



2 లో



2 లో

## టీడీపీలో ఎన్నో సంస్కరణలకు
# లోకేశ్ శ్రీకారం

# ఫిష్ ఆంధ్రా
## అంటూ డబ్బును డైవర్ట్ చేశారు: మంత్రి కొల్లు రవీంద్ర

**అమరావతి, ఏప్రిల్ 16 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** వైఎస్ జగన్‌పై మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర విమర్శలు గుప్పించారు. జగన్‌కు తల్లి, చెల్లి, రాష్ట్రం, దేశం పట్ల ఎలాంటి బాధ్యతా భావం, భక్తి లేవని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. తీర ప్రాంత భద్రతను బలోపేతం చేయడానికి రానున్న సాగర్ డిఫెన్స్ ప్రాజెక్టును కూడా తరిమేస్తానని జగన్ మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో శత్రు దేశాల నుంచి వచ్చే ముప్పులను



2 లో

## స్వీయ జనగణనలో వివరాలను నమోదు చేసుకున్న సీఎం చంద్రబాబు

ఎన్యుమరేషన్ ప్రక్రియను ఏపీ జనగణన డైరెక్టర్ జె.నివాస్ ముఖ్యమంత్రికి వివరించారు. ఈ నెల 30వ తేదీ వరకు ప్రజలు స్వయంగా ఆన్‌లైన్‌లో తమ ఇళ్లకు సంబంధించిన వివరాలు నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించామని ముఖ్యమంత్రికి తెలిపారు. మే 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ఎన్యుమరేటర్ అధికారులు ఇంటింటికీ వెళ్లి భౌతికంగా ఇళ్ల గణన ప్రక్రియను చేపడతారని తెలియచేశారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో పౌరులందరికీ సమానంగా అభివృద్ధి ఫలాలు అందించాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. దీని కోసం కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకుని అభివృద్ధి ప్రణాళికల్ని రూపొందించటం అవసరమని, ఈ లక్ష్య సాధనలో జనగణన కార్యక్రమం అత్యంత కీలకమని ముఖ్యమంత్రి అన్నారు.

రాష్ట్ర విభజన తర్వాత తొలిసారిగా ఏపీలో జనగణన కార్యక్రమం జరుగుతోందని, ఇది కేవలం సమాచార సేకరణ మాత్రమే కాకుండా అభివృద్ధికి బలమైన పునాది వేస్తుందని అభిప్రాయపడ్డారు. జనాభా లెక్కల కార్యక్రమం రెండు దశల్లో జరగనుందని, మొదటి దశలో ఇవాల్టి నుంచే ఇండ్ల గణన ప్రారంభమైందని చెప్పారు. వచ్చే ఏడాది నుంచి ప్రారంభమయ్యే రెండో దశలో జనాభా లెక్కల సేకరణ ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం ప్రారంభమైన హౌస్ లిస్టింగ్– హౌస్ సెన్సెస్ కార్యక్రమంలో ప్రజలు స్వయంగా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునే అవకాశం ఉందని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యమంత్రి కోరారు. సరైన వివరాలను నమోదు చేయటం ద్వారా రాష్ట్ర అభివృద్ధికి సహకారం అందించాలని ప్రజలను కోరారు. జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## పవనన్నకు హృదయపూర్వక ధన్యవాదాలు: మంత్రి లోకేశ్

**అమరావతి, ఏప్రిల్ 16:** టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎంపికైన నారా లోకేశ్‌కు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్శుభాకాంక్షలు తెలిపారు. పవన్ విషెస్‌పై మంత్రి లోకేశ్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన పవనన్నకు హృదయపూర్వక ధన్యవాదాలు అని అన్నారు. తమ్ముడిగా తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను అంటూ లోకేశ్ ట్వీట్ చేశారు.

లోకేశ్ ట్వీట్...

'తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఎంపికైన నన్ను అభినందించి, శుభాకాంక్షలు తెలియజేసిన ఉప ముఖ్యమంత్రి పవనన్నకు హృదయపూర్వక ధన్యవాదాలు. మీ ఆశీస్సులతో, మీ ఆకాంక్ష మేరకు కూటమి స్ఫూర్తి మరింత స్నేహపూర్వకంగా.. సమన్వయంతో, రాష్ట్ర ప్రగతి –ప్రజా సంక్షేమం లక్ష్యంగా కొనసాగుతుంది. తమ్ముడిగా నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను. సోదరుడిగా మీరు చూపిస్తున్న అభిమానానికి హృదయపూర్వక కృతజ్ఞతలు' అంటూ మంత్రి లోకేశ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

లోకేశ్‌కు అభినందనలు: పవన్ కల్యాణ్

'తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన సహచర మంత్రి, సోదరుడు నారా లోకేశ్‌కు హృదయపూర్వక అభినందనలు. ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా సేవలు అందించిన లోకేశ్ కొత్త బాధ్యతలలో సఫలీకృతులు కావాలని, కూటమి స్ఫూర్తిని సమర్థంగా కొనసాగిస్తారని ఆకాంక్షిస్తున్నాను. టీడీపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షునిగా మరోసారి ఎన్నికైన పల్లా శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను' అంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు.

## మద్దూరు రైతులను అభినందించిన ఎమ్మెల్యే ప్రవీణ్





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :** పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ చేతుల మీదుగా గురువారం తమ భూమిని ల్యాండ్ పూలింగ్ కు ఇచ్చిన మద్దూరు రైతులు. వేగవంతమైన అమరావతి ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ. రైతుల నుండి లభిస్తున్న స్పందన. 56 ఎకరాల భూమిని ఇచ్చిన 29 మంది రైతులు. భవిష్యత్తు తరాల కోసం తమ భూమిని పోలింగ్ కు ఇచ్చేందుకు ముందుకు వచ్చిన రైతులను అభినందించిన ఎమ్మెల్యే. రాజధాని అభివృద్ధిలో రైతులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో అమరావతి మండల పార్టీ అధ్యక్షులు మంచినేని రాజా, విఆర్ఓ కోటేశ్వరరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీకి 38.. తెలంగాణకు 26.. తెలుగు రాష్ట్రాల్లో పెరగనున్న లోక్‌సభ స్థానాలు..

అన్యాయమూ జరగదని అమిత్ షా స్పష్టం చేశారుడీలిమిటేషన్ తర్వాత ఏపీలో ప్రస్తుతం ఉన్న లోక్‌సభ స్థానాలు 25 నుంచి 38కి పెరుగుతాయని అమిత్ షా వెల్లడించారు అలాగే తెలంగాణలో లోక్‌సభ సీట్లు 17 నుంచి 26కి పెరుగుతాయన్నారు. ఇక, తమిళనాడులో 39 నుంచి 59కి, కర్ణాటకలో 28 నుంచి 42కి, కేరళలో 20 నుంచి 30కి సీట్లు పెరుగుతాయన్నారు. మొత్తంగా 50 శాతం సీట్లు పెరుగుతాయన్నారు.

దక్షిణాది జనాభా శాతం కంటే సీట్లు ఎక్కువగా పెరుగుతాయని అమిత్ షా చెప్పారు. విపక్షాలు అబద్ధాలు చెబుతూ ప్రజలను అనవసరంగా ఆందోళనకు గురి చేస్తున్నాయన్నారు. అన్ని ప్రాంతాలకూ సమాన న్యాయం జరుగుతుందని తేల్చి చెప్పారు. ప్రస్తుతం 543 ఉన్న లోక్‌సభ సీట్లను డీలిమిటేషన్ తర్వాత దాదాపు 50% పెంచి 850 వరకు తీసుకెళ్లే ప్రణాళిక ఉందని కేంద్రం తెలిపింది.

## ఫిష్ ఆంధ్రా అంటూ డబ్బును డైవర్ట్ చేశారు: మంత్రి కొల్లు రవీంద్ర

ఎదుర్కొనేందుకు ఈ ప్రాజెక్టు అవసరమని ఆయన పేర్కొన్నారు. తీర ప్రాంతంలో తమిళనాడు మత్స్యకారులు ఆంధ్రప్రదేశ్ జలాల్లోకి వచ్చి సమస్యలు సృష్టించడం పెద్ద సమస్యగా మారిందని చెప్పారు. జగన్ హయాంలో మెరైన్ పోలీసుల గస్తీ బలహీనపడిందని పేర్కొన్నారు. 144 గ్రామాలకు సంబంధించిన గ్రామ కాపుల సమావేశాలను కూడా రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

విశాఖపట్నం, కాకినాడ, జువ్వలదిన్నెలలో ఫిషింగ్ హార్బర్లు ఇప్పటికే పనిచేస్తున్నాయని, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జెట్టీలు నిర్మించామని తెలిపారు. వైఎస్ఆర్ నుంచి జగన్ వరకూ మత్స్యకారులను ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు. సోంపేట ఘటనలో మత్స్యకారులపై కాల్పులు జరిగిన విషయాన్ని గుర్తుచేశారు.

వేట నిషేధకాలంలో మత్స్యకారులకు ఇచ్చే పరిహారాన్ని రూ.4 వేల నుంచి రూ.20 వేల వరకు పెంచినట్టు తెలిపారు. మత్స్యకార సంక్షేమం కోసం కేంద్రం ఇచ్చిన నిధులను గత ప్రభుత్వం సరిగా వినియోగించలేదని, ఫిష్ ఆంధ్రా పేరుతో నిధులు మళ్లించారని ఆరోపించారు. ప్రధాని మత్స్య సంపద యోజన కింద మత్స్యకారుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.

## టీడీపీలో ఎన్నో సంస్కరణలకు లోకేశ్ శ్రీకారం: మంత్రి గొట్టిపాటి రవికుమార్

**అమరావతి, ఏప్రిల్ 16:** పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ధైర్యంగా ముందడుగు వేసిన నాయకుడు లోకేశ్ అని మంత్రి గొట్టిపాటి రవికుమార్అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. యువగళం పాదయాత్రలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా రాష్ట్రం బాగు కోసం ఎక్కడా వెనుకడుగు వేయలేదని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒంగోలు మహానాడు నిర్వహణ సహా పార్టీ కార్యక్రమాలు విజయవంతం అయ్యేలా చూడటం లోకేశ్ కోఆర్డినేషన్ వల్లే సాధ్యమైందని చెప్పుకొచ్చారు. ఓ ప్రాంతీయ పార్టీని గొప్పగా నడుపుతూ లోకేశ్ అన్ని విధాలా టీడీపీని ముందుకు నడిపిస్తున్నారని మంత్రి కొనియాడారు. కార్యకర్తల సంక్షేమ నిధితో పాటు ఎన్నో కీలక సంస్కరణలకు యువనేత శ్రీకారం చుట్టారని తెలిపారు. ఇన్సూరెన్స్ పాలసీ కార్యకర్తలకు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు కోటి మంది సభ్యులతో పార్టీని బలోపేతం చేయటం లోకేశ్ క్రెడిట్ అని మంత్రి అన్నారు. కష్టపడే వారికి తగిన గుర్తింపు ఇస్తూ అహర్నిశలు ప్రజల బాగు కోసం పరితపిస్తున్నారని చెప్పారు. మంత్రిగానూ నిరుద్యోగ సమస్య పరిష్కారానికి పెట్టుబడుల స్థాపనకు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. విద్యా విధానంలో లోకేశ్ ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

## వేసవికాలంలో ప్రజలు జాగ్రత్త వహించండి డాక్టర్ రవి



**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** ప్రస్తుతం ఎండలు అధికంగా ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోసూరు ప్రభుత్వ హాస్పటల్ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ రవి గురువారం అన్నారు .మజ్జిగ, పండ్ల రసం, అధికంగా నీరు, గ్లూకోజ్ తదితర ఆహార పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని అన్నారు. ఉదయం 11 గంటల తర్వాత అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని, ఒకవేళ వెళ్లాల్సి వస్తే ఎండ తీవ్రతను తగ్గించే తెల్లని వస్త్రాలను ధరించాలని తెలిపారు. చిన్నారులు వృద్ధులు బయట సంచరించరాదన్నారు. ముఖానికి రుమాల్ కట్టుకోవాలన్నారు. గంటకొకసారి మంచినీళ్లు అధికంగా సేవించాలన్నారు. అత్యవసరమైతేనే బయటికి వెళ్లాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు హాస్పటల్లో అందుబాటులో ఉన్నాయని వాటిని కలుపుకొని సేవించాలన్నారు. ప్రజల ఆరోగ్యం కోసమే వైద్య సేవలు ఉన్నాయని వాటిని వినియోగించుకోవాలన్నారు

## గుంటూరు: జీజుజు నకిలీ హాల్ టికెట్లు.. ఒకరి అరెస్ట్




**క్రైమ్ కౌంటర్ న్యూస్....గుంటూరు జిల్లా....**గుంటూరు చంద్రమౌళినగర్‌లో విద్యార్థుల నుంచి డబ్బులు తీసుకుని నకిలీ హాల్ టికెట్లు ఇచ్చిన కేసులో పట్టాభిపురం పోలీసులు ఒకరిని అరెస్ట్ చేశారు. పరీక్షలకు వెళ్లిన విద్యార్థులను అనుమతించకపోవడంతో మోసం బయటపడిందని ఇన్స్ శ్రీనివాస్ తెలిపారు. నిందితుడు నేరాన్ని ఒప్పుకోగా, కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. ఈ కేసులో ఉన్న నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నామని సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు..



**క్రోసూరు క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరరావు** క్రోసూరు మండలం ఎర్రబాలెం గ్రామానికి చెందిన నల్లగొండ వెంకయ్యను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పల్నాడు జిల్లా ఎస్టి సెల్ జిల్లా ఉపాధ్యక్షునిగా నియమించినారు. ఈ సందర్భంగా వెంకయ్య మాట్లాడుతూ నాకు జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షునిగా నియమించిన వైయస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపినారు. నాకు ఈ పదవి రావటానికి కృషిచేసిన పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు కు రుణపడి ఉంటానాని అన్నారు. ఈ పదవి నాకు మరింత బాధ్యత పెంచిందని రానున్న పంచాయితీ మరియు మండల ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులను గెలిపించుటకు నా వంతుగా కృషి చేస్తానని నల్గొండ వెంకయ్య అన్నారు.

## స్నేహితుడికి సాయం చేస్తూ విద్యుత్ షాక్‌తో రైతు మృతి

**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గిపులిమెల మాణిక్యం.**పల్నాడు జిల్లా,దుర్గి మండల,పోలేపల్లి గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. స్నేహితుడికి సాయం చేయడానికి వెళ్లిన రైతు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన సంఘటన గురువారం జరిగింది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం బాలబోయిన శంకర్ (50) తన స్నేహితుడి పొలంలో బోరు మోటార్ పనిచేయడం లేదని తెలియడంతో సాయం చేయడానికి వెళ్లాడు. అక్కడ బోర్ కనెక్షన్ వైర్లను పరిశీలిస్తుండగా అనుకోకుండా విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే కుప్పకూలాడు. షాక్ తగిలిన వెంటనే పడిపోయిన శంకర్‌పై వైర్లు పడటంతో తీవ్రంగా కాలిపోయి దాదాపు 80 శాతం గాయాలపాలయ్యాడు. ఘటనను చూసి భయపడిన స్నేహితుడు సమీపంలోని రైతులను పిలిచేలోపే శంకర్ మృతి చెందాడు. మృతుడికి ఒక కుమారుడు,ఒక కుమార్తె ఉన్నారు. కుమార్తెకు వివాహం కాగా,కుమారుడు తండ్రితో పాటు వ్యవసాయం చేస్తుంటాడు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకొన్నాయి. శంకర్ మృతదేహాన్ని మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





క్రైం కౌంటర్ గుంటూరు

# పదవ తరగతి సి.బి.ఎస్.ఇ. బోర్డు 2026 ఫలితాలలో గీతిక విద్యార్థుల ప్రభంజనం..


## విద్యార్థిని విద్యార్థులను అభినందించిన చైర్మన్ తాళ్ళపల్లి బాలగంగాధర్ రెడ్డి..





**క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి పిడుగురాళ్ళ:** పిడుగురాళ్ళ మండలం తుమ్మల చెరువు సమీపాన గల సి.బి.ఎస్.ఇ. 10వ తరగతి ఫలితాలలో గీతిక సి.బి.ఎస్.ఇ. స్కూలుకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు. మొత్తం 500 మార్కులకు గాను 473 మార్కులు సాధించి పల్నాడు, గురజాల, మాచర్ల ఏరియాలలో మొదటి స్థానంలో నిలిచారు. తెల్లాకుల రోహిత్ (473/500) మొదటి స్థానంలో నిలువగా, అక్షయ నాగ పూజిత (444/500) రెండవ స్థానంలో, చింత ఇందు లక్ష్మీ సత్య సాయి (441/500) మూడవ స్థానంలో నిలిచారు. హాజరైన విద్యార్థినీ విద్యార్థులందరూ ఫస్ట్ క్లాస్ ఉత్తీర్ణత సాధించారని తెలిపేందుకు గర్విస్తున్నామని పాఠశాల చైర్మన్ తాళ్ళపల్లి బాల గంగధర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులను అభినందించిన వారిలో పాఠశాల చైర్ పర్సన్ తాళ్ళపల్లి పద్మశ్రీ డైరెక్టర్ తాళ్ళపల్లి వెంకట రామి రెడ్డి ప్రిన్సిపల్ పి. శ్రీనివాసరావు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల్ను అభినందించారు.

# బాలకృష్ణకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే ప్రవీణ్



**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** గురువారం గుంటూరులో జరిగిన ఒక ప్రైవేటు కార్యక్రమానికి విచ్చేసిన పద్మభూషణ్, నటసింహం నందమూరి బాలకృష్ణ ని పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి సాదర స్వాగతం పలికారు.

# మహిళా ప్రయాణికులను గమనించి బస్సు ఆపాలి



**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు సత్తెనపల్లి నియోజకవర్గం :** . సత్తెనపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ కు వినతి పత్రం అందించిన సమన్వయకర్త డాక్టర్ గజ్జల .ఏపీఎస్ఆర్టీసీ బస్సు డ్రైవర్లు మహిళా ప్రయాణికుల పట్ల వివక్ష చూపిస్తున్నారని, బస్సు కోసం వేచి ఉన్న మహిళల వద్ద ఆర్టీసీ బస్సులు ఆపాలని కోరుతూ వైసిపి సత్తెనపల్లి సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి గురువారం ఏపీఎస్ ఆర్టీసీ డిపో మేనేజర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ గజ్జల భార్గవ రెడ్డి మాట్లాడుతూ సత్తెనపల్లి నియోజకవర్గంలో ముఖ్యంగా సాయంత్రం సమయాలలో మహిళలు బస్ కోసం వేచి ఉన్న ప్రదేశాల్లో బస్సులు ఆపకుండా బస్సు డ్రైవర్లు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. దీంతో మహిళలు వారి గమ్యస్థానానికి చేరుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాష్ట్రంలోని మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించిన కూటమి ప్రభుత్వం అది పూర్తిస్థాయిలో అమలు అవుతుందా లేదా అని పరిశీలించడం లేదని విమర్శించారు. ఒకపక్క ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించి, మరోపక్క బస్సు కోసం వేచి చూస్తున్న మహిళలను ఎక్కించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సబబు కాదన్నారు. బస్సు కోసం వేచి ఉన్న మహిళల వద్ద ఖచ్చితంగా ఆర్టీసీ బస్సులను ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వినుకొండ పరిశీలికులు బాసు లింగారెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ సహారా మౌలాలి, మున్సిపల్ మాజీ చైర్మన్ లక్ష్మీ తులసి సాంబశివరావు, పల్నాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గీత హాసంతి, రాష్ట్ర బీసీ సెల్ జనరల్ సెక్రెటరీ రాజవరపు శివ నాగేశ్వరావు, రాష్ట్ర మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీ గుంటూరు జానీ, పల్నాడు జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ గోరా, నియోజకవర్ మహిళా అధ్యక్షురాలు కొనతం స్వాతి, నియోజక వర్గ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు వలేం నరసింహారావు, నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు మూనావత్ ఏడుకొండలు, రామావత్ కోటేశ్వరావు నాయక్, బండి మల్లికార్జున్ రెడ్డి, మర్రి సుబ్బారెడ్డి లాయర్, కోడి రెక్క దేవదాసు, దుర్గారావు, సాయి , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబును కలిసిన సౌమిత్ చౌదరి



**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పెదకూరపాడు మండలం లింగంగుంట్ల గ్రామానికి చెందిన మేదరమెట్ల సౌమిత్ చౌదరి మొన్న అమరావతి గ్రామంలో అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవానికి హాజరైన చంద్రబాబును హెలిపాడ్ వద్ద పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ తో కలిసి స్వాగతం పలికిన చౌదరి. ఈ సందర్భంగా చౌదరి మాట్లాడుతూ చంద్రన్నను కలవడం సంతోషంగా ఆనందంగా ఉందని తెలియజేశారు. చంద్రబాబు చౌదరికి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు.

# ఎస్.ఎస్.ఎన్. కళాశాల ఒక విద్యా దేవాలయం- ఎమ్మెల్యే చదలవాడ.



**క్రైమ్ కౌంటర్: నరసరావుపేట ప్రతినిధి (జి.ఎం.కె.గాంధీ)–** స్థానిక శ్రీసుబ్బరాయ ఒ నారాయణ కళాశాల మాజీ ప్రెసిడెంట్ కీ.శే. కపలవాయి కాశీ రామారావు18వ వర్ధంతి సంధర్భముగా గురువారం కళాశాల ఆడిటోరియంలో సంస్మరణ సభను ఏర్పాటు చేసారు.కార్యక్రమం లో కళాశాల యాజమాన్యం మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని కీ.శే. కపిలవాయి కాశీ రామారావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాలర్పించారు.ఈ సందర్భంగా కపలవాయి విజయ్ కుమార్ మాట్లాడుతూ కీ.శే.కపలవాయి కాశీ రామారావు విద్యాదాత మరియు నిస్వార్ధ ప్రజా సేవకులు అని తన జీవితకాలమంతా సమాజ శ్రేయస్సు కోసం ముఖ్యంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేశారనీ,పేద విద్యార్థులకు విద్యను చేరువ చేయడంలో ఆయన పోషించిన పాత్ర చిరస్మరణీయమనీ అన్నారు.కపలవాయి రమేష్ చంద్ర దత్తు మాట్లాడుతూ కీ.శే. కపలవాయి కాశీ రామారావు ఈ విద్యా సంస్థ స్థాపనలో మరియు అభివృద్ధిలో ఆయన చొరవ మరువలేనిదనీ, నిజాయితీ మరియు నిరంతర కృషి ఉంటేనే సమాజంలో మార్పు సాధ్యం అని నమ్మిన ఆయన నేటి యువతకు గొప్ప స్ఫూర్తిప్రదాత అని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న నరసరావుపేట శాసన సభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ తాను ఎస్ఎస్,ఎన్. కళాశాల పూర్వ విద్యార్థినిని అని ఈ కళాశాల ఎంతో మంది పేద విద్యార్థులు చదువుకున్న దేవాలయమని కొనియాడారు. విద్యార్థులందరూ సమాజసేవలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మరొక అతిథిగా పాల్గొన్న నరసరావుపేట పార్లమెంట్ మాజీ సభ్యులు మరియు మాజీ మంత్రి కాసు వెంకట కృష్ణా రెడ్డి మాట్లాడుతూ కీ.శే. కపలవాయి కాశీ రామారావు తన గంభీరమైన కంఠస్వరంతో లక్షలాది మంది హృదయాలను గెలుచుకున్నారనీ తెలుగు భాషపై ఆయనకున్న పట్టు, స్పష్టమైన ఉచ్చారణ నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు. కార్యక్రమంలో కళాశాల కమిటీ సెక్రటరీ ఒ కరెస్పాండంట్ నాగసరపు సుబ్బరాయ గుప్తా మాట్లాడుతూ కీ.శే.కపలవాయి కాశీ రామారావు జీవితం అందరికీ ఆదర్శప్రాయమని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ యం.ఎస్.సుధీర్,కమిటీ వైస్ ప్రెసిడెంట్ బత్తుల వెంకట మురళీధర రావు,వక్కలగడ్డ కోటేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ వూటుకూరి అప్పారావు,ట్రెజరర్ తాడేపల్లి వెంకట భావన్నారాయణ, కమిటీ సభ్యులు బొలిశెట్టి రామమోహన రావు,కూనిశెట్టి లక్ష్మయ్య,వూటుకూరి రంజిత్,పెనుగొండ ప్రభాకర్,కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి. శ్రీనివాస సాయి మరియు పట్టణ పుర ప్రముఖులు పాల్గొని కీ.శే.కపలవాయి కాశీ రామారావుకు ఘన నివాలర్పించి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.

# పల్నాడు ఎస్పి ఆదేశాలతో మాదక ద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహన కల్పించిన పోలీస్ అధికారులు.



**క్రైమ్ కౌంటర్ నరసరావుపేట ప్రతినిధి (జీ.ఎం.కే.గాంధీ)–** పల్నాడు జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు ఆదేశాల మేరకు నరసరావుపేట పట్టణ మరియు రూరల్ పరిధిలో ఉన్న కళాశాలలో గురువారం మాదక ద్రవ్యాల నిర్మూలన,రోడ్డు ప్రమాదాల నివారణ,మహిళల భద్రత లపై పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు వినియోగం మానవ మనుగడకు హానికరం అని అన్నారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు విద్యాసంస్థల్లో శాంతియుత వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యంగా అసాంఘిక కార్యకలాపాలను నిర్మూలించేందుకు పోలీస్ వ్యవస్థ పని చేస్తుందన్నారు. కళాశాలలోని విద్యార్థుల ప్రవర్తన, నడవడిక తదితర అంశాలపై ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా అవగాహన కలిగి ఉండాలని ప్రస్తుత సమాజంలో యువత చాలా తేలికగా మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతుందని వారు అన్నారు.మాదకద్రవ్యాలను సేవించే వారిలో అత్యధికంగా 15 నుంచి 30 సంవత్సరాల వయసు వారే ఉన్నట్లు గుర్తించామని గంజాయి డ్రగ్స్ వంటి వ్యసనాలకు అలవాటు పడి మానసిక నియంత్రణ కోల్పోయి యువత నేర ప్రవృత్తి వైపు మళ్లుతున్నారని తెలిపారు.కాబట్టి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారు మంచి మార్గంలో నడుచు లాగున మార్గదర్శకం చేయాలని సూచించారు.ఎవరైనా మాదక ద్రవ్యాలు వినియోగించిన లేదా విక్రయించినా సదరు సమాచారాన్ని దగ్గరలోని పోలీసు వారికి గాని 1972 టోల్ ఫ్రీ నెంబర్ గాని తెలియజేయాలని తెలిపారు.అలాగే రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ తప్పక పాటించాలని తప్పనిసరిగా హెల్మెట్ ధరించి బెల్ట్ పెట్టుకుని వాహనాలను నడపాలని సూచించారు.సైబర్ నేరాలు గురించి అవగాహన కల్పిస్తూ డిజిటల్ అరెస్ట్,జాబ్ ఫ్రాడ్స్,కేవైసీ ఫ్రా డ్స్,ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్,అలాగే బ్యాంకు ఖాతాల ఓటీపీలను తెలియని వ్యక్తులకు షేర్ చేయవద్దని తెలియని లింకులపై క్లిక్ చేయవద్దని తెలియజేశారు. ఎవరైనా సైబర్ నేరాల భారిన పడితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 193 కి కాల్ చేసి సమాచారం అందించి ఫిర్యాదు చేయాలన్నారు.అలాగే శక్తి యాప్ ఉపయోగాల గురించి బాలికలకు విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులతో ఉపాధ్యాయులతో కలిసి డ్రగ్స్ వద్దు బ్రో అనే ప్ల కార్డులను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఒకటవ పట్టణ, రెండోవ పట్టణ మరియు రూరల్ పోలీస్ అధికారులు,పోలీస్ సిబ్బంది,కళాశాలల ఉపాధ్యాయులు,సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సమస్యలపై అధికారులను కలిసి వినతి పత్రం అందజేత





**బాపట్ల, ఏప్రిల్ 16 (క్రైమ్ కౌంటర్):** బాపట్ల జిల్లాలో దివ్యాంగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా ఆధ్వర్యంలో ప్రతినిధులు జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ మరియు డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ బత్తిన సింగయ్యలను కలిసి వినతి పత్రం అందజేశారు.జిల్లాలో దివ్యాంగులకు సకాలంలో సదరం సర్టిఫికెట్లు అందడం లేదని, అందిన సర్టిఫికెట్లలో సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఫోటోలు, సంతకాలు లేకుండా, ప్రశ్నార్థక గుర్తులతో జారీ చేస్తున్నారని డి.ఆర్.ఓ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటానని గంగాధర్ గౌడ్ హామీ ఇచ్చారు.అలాగే, గత రెండు సంవత్సరాలుగా దివ్యాంగుల స్వయం సహాయక సంఘాల ఏర్పాటు జరగకపోవడం, మండల స్థాయి అధికారులు అయిన ఎం.పీ.డీ.వో మరియు ఏ.పి.ఎం ల నిర్లక్ష్యం వల్ల సంక్షేమ పథకాల అమలు సరిగా జరగడం లేదని డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ బత్తిన సింగయ్య దృష్టికి తీసుకువెళ్లారు. దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం సమావేశాలు కూడా నిర్వహించడం లేదని తెలిపారు.దీనిపై స్పందించిన ప్రాజెక్టు డైరెక్టర్ వెంటనే చర్యలు తీసుకొని దివ్యాంగుల స్వయం సహాయక సంఘాల ఏర్పాటు, సమైక్యాల నిర్మాణానికి అవసరమైన ఆదేశాలు జారీ చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్. రమేష్, జిల్లా అధ్యక్షులు ఇరుపని వెంకటేశ్వర్లు, బాలాజీ, ఉమామహేశ్వర లాల్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# ఐ హెచ్ఆర్ఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైస్ చైర్మన్ గా వి. పవన్ కుమార్



క్రైమ్ కౌంటర్ న్యూస్ : పల్నాడు అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైస్ చైర్మన్ గా పల్నాడు జిల్లా విజయలక్ష్మి టౌన్షిప్ ములకలూరు కు చెందిన వేల్పురి . పవన్ కుమార్ గారు ఎంపికైనట్లు ఐ . హెచ్ఆర్ఎఫ్ నేషనల్ చైర్మన్ సుప్రీంకోర్టు న్యాయవాది కొంగర అనిల్ కుమార్ గారు న్యూఢిల్లీలోని ఐ హెచ్ఆర్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యాలయం నుండి అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారని సంస్థ నేషనల్ వైస్ చైర్మన్ ఆర్. కంబగిరి స్వామి గారు గురువారం తెలిపారు అనంతరం నూతన రాష్ట్ర వైస్ చైర్మన్ గా ఎంపికైన పి .పవన్ కుమార్ గారు మాట్లాడుతూ సర్వ మానవ హక్కుల పరిరక్షణలో భాగంగా మానవ హక్కుల సమస్యలపై న్యాయ పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని రాష్ట్రవ్యాప్తంగా మానవ హక్కులకు ఉల్లంఘన భంగం కలిగించిన వారిపై సంబంధిత కమిషన్ల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేంతవరకు పోరాడుతానని సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని రాజ్యాంగబద్ధంగా ఉన్న చట్టాలను సామాన్య ప్రజలకు అవగాహన కల్పించేలా తమ వంతు కృషి చేస్తూ విధులు నిర్వహిస్తామని ఆయన తెలిపారు

# సెన్సస్ పై రెండవ రోజు శిక్షణా పాల్గొన్న ఎమ్మార్వో ధనలక్ష్మి



క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : రెండో రోజు సెన్సస్ పై అవగాహన కార్యక్రమంలో పెదకూరపాడు మండల తాసిల్దార్ ఎన్.ధనలక్ష్మి గురువారం పాల్గొన్నారు . జనాభా లెక్కలపై ఇన్నిమేరేటర్స్ సూపర్వైజర్ లకు ఫీల్డ్ ట్రైనర్లు సాంబశివరావు , న్యాంతుల్లా మాస్టారుర్లచే శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం లో జనాభా లెక్కల టెక్నికల్ అసిస్టెంట్ సంబంధిత ఇనుమునేటర్స్ మరియు సూపర్వైజర్స్ లు హాజరు అయ్యారు.

# వర్షాకాలంలో ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోండి- పల్నాడు కలెక్టర్.

క్రైమ్ కౌంటర్ :?నరసరావుపేట ప్రతినిధి(జి.ఎం.కె. గాంధీ.)–రానున్న వర్షాకాలంలో ప్రజలకు ఇసుక కొరత లేకుండా చూసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు జిల్లాలో 2 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను నిల్వ ఉంచేలా పక్కా కార్యచరణ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులను ఆదేశించారు.కలెక్టర్ అధ్యక్షతన ?గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లోని ఎస్సార్ శంకరణ్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో ఇసుక లభ్యత,నిల్వలు మరియు నూతన రీచ్‌ల ఏర్పాట్ల పై సమీక్ష చేశారు. ఇప్పటికే అనుమతులు పొందిన సెమీ-మెకానైజ్డ్ ఇసుక రీచ్ లు మరియు సాధారణ రీచ్‌ల ద్వారా పారదర్శకంగా ఇసుకను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు.
?జిల్లాలో భవిష్యత్తు ఇసుక అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొత్తగా ఇసుక లభ్యత ఉన్న ప్రాంతాలను గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా అచ్చంపేట మరియు అమరావతి మండలాల్లో కొత్త రీచ్‌ల ఏర్పాటుకు సంబంధించి సమగ్ర నివేదికలు పంపాలని ఆయా మండలాల తహాశీల్దార్లను, సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ కృష్ణారావు,జాయింట్ కలెక్టర్ సంజనా సింహా, జిల్లా మైనింగ్ అధికారి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.





# చంద్రబాబుతో కోట అనిల్

క్రైంకౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ : అమరావతి మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ యువ నాయకులు పెదకూరపాడు నియోజకవర్గ యువగలం అధ్యక్షులు కోటఅనిల్ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. మొన్న అమరావతికి అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవానికి హాజరైన సందర్భంలో అనిల్ కలవడం జరిగింది ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయాలని అనీల్ కు చంద్రబాబు సూచించారు.


# ద్వితీయ ఇంటర్ పరీక్షా ఫలితాలలో 987 మార్కులు సాధించిన చాత్రగడ్డ.సిరి.



క్రైమ్ కౌంటర్: నరసరావుపేట ప్రతినిధి (జీ.ఎం.కే.గాంధీ)– బుధవారం విడుదలైన 2026 వ సంవత్సర ప్రధమ మరియు ద్వితీయ ఇంటర్ పరీక్షా ఫలితాలలో పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం రావిపాడు గ్రామం వెంగళరెడ్డి నగర్ కు చెందిన చాత్రగడ్డ.సిరి విజయవాడ తాడిగడపలోని శ్రీ చైతన్య కళాశాలలో ఇంటర్ విద్యను అభ్యసించి ద్వితీయ సంవత్సరం ఎంపీసీ గ్రూప్ పరీక్ష ఫలితాలలో 1000 కి గాను 987 అత్యధిక మార్కులు పొంది ఉత్తీర్ణత సాధించారు.ఈ సందర్బంగా గిద్దలూరు నీటిపారుదల శాఖలో డిఈగా బాధ్యతలు నిర్వహిస్తున్న సిరి తండ్రి రామారావు,తల్లి అంజలి తమ కుమార్తె మంచి మార్కులు సాధించడం, కళాశాలకు,కుటుంబ సభ్యులకు ఎంతో సంతోషకరమని ఆనందం చేశారు.తమ కుమార్తెను ఇంకా ఉన్నత చదువులు చదివిస్తామని తెలిపారు.అలాగే కళాశాల యాజమాన్యంకు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళా ప్రయాణికులను గమనించి బస్సు ఆపాలి

## – సత్తెనపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ కు వినతి పత్రం అందించిన సమన్వయకర్త డాక్టర్ గజ్జల



(సత్తెనపల్లి ):( క్రైమ్ కౌంటర్) (నాయక్) ఏపీఎస్ఆర్టీసీ బస్సు డ్రైవర్లు మహిళా ప్రయాణికుల పట్ల వివక్ష చూపిస్తున్నారని, బస్సు కోసం వేచి ఉన్న మహిళల వద్ద ఆర్టీసీ బస్సులు ఆపాలని కోరుతూ వైసిపి సత్తెనపల్లి సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి గురువారం ఏపీఎస్ ఆర్టీసీ డిపో మేనేజర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్బంగా డాక్టర్ గజ్జల భార్గవ రెడ్డి మాట్లాడుతూ సత్తెనపల్లి నియోజకవర్గంలో ముఖ్యంగా సాయంత్రం సమయాలలో మహిళలు బస్ కోసం వేచి ఉన్న ప్రదేశాల్లో బస్సులు ఆపకుండా బస్సు డ్రైవర్లు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. దీంతో మహిళలు వారి గమ్యస్థానానికి చేరుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాష్ట్రంలోని మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించిన కూటమి ప్రభుత్వం అది పూర్తిస్థాయిలో అమలు అవుతుందా లేదా అని పరిశీలించడం లేదని విమర్శించారు. ఒకపక్క ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించి, మరోపక్క బస్సు కోసం వేచి చూస్తున్న మహిళలను ఎక్కించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సబబు కాదన్నారు. బస్సు కోసం వేచి ఉన్న మహిళల వద్ద ఖచ్చితంగా ఆర్టీసీ బస్సులను ఆపాలని డిమాండ్ చేశారు. వినుకొండ పరిశీలికులు బాసు లింగారెడ్డి పట్టణ పార్టీ కన్వీనర్ సహారా మౌలాలి మున్సిపల్ మాజీ చైర్మన్ లక్ష్మీ తులసి సాంబశివరావు పల్నాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గీత హాసంతి , రాష్ట్ర బీసీ సెల్ జనరల్ సెక్రెటరీ రాజవరపు శివ నాగేశ్వరావు రాష్ట్ర మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీ గుంటూరు జానీ పల్నాడు జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ గోరా నియోజకవర్ మహిళా అధ్యక్షురాలు కొనతం స్వాతి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు మూనావత్ ఏడుకొండలురామావత్ కోటేశ్వరావు నాయక బండి మల్లికార్జున్ రెడ్డి మర్రి సుబ్బారెడ్డి లాయర్కోడి రెక్క దేవదాసు దుర్గారావు, సాయి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతో మేకల అలోకం



క్రైం కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ : మొన్న అమరావతికి అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవానికి హాజరైన సీఎం చంద్రబాబు ను సాదరంగా ఆహ్వానించారు బిజెపి రాష్ట్ర, జిల్లా నాయకులు మేకల హనుమంతరావుయాదవ్ అలోకం సుధాకర్ బాబు. ఈ సందర్భంగా పలు విషయాలను చంద్రబాబుతో చర్చించారు . చంద్రబాబును కలవడం సంతోషంగా ఉందని వారు తెలిపారు.

# చంద్రన్నతో ఆత్మీయంగా ఏటుకూరి రత్నకుమార్



క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆత్మీయంగా కలుసుకున్నారు పెదకూరపాడు మండల 75 తాళ్లూరు సొసైటీ చైర్పర్సన్ ఏటుకూరి రత్నకుమార్ . అమరావతి గ్రామంలో అన్న క్యాంటీన్ ఓపెనింగ్ కు హాజరైన సందర్భంగా రత్నకుమార్ చంద్రబాబును కలిశారు. గౌరవ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ నాయకత్వంలో రైతులకు సకాలంలో సొసైటీ ద్వారా లోన్లు అందజేస్తున్నామని ఎవరికి ఇబ్బంది కలగకుండా చూస్తున్నామని చంద్రన్నకు రత్నబాబు తెలియజేశారు. చంద్రబాబు మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు.

# సంక్షేమ పథకాలు జనాల్లోకి తీసుకెళ్లండి బ్రహ్మయ్యతో చంద్రబాబు



క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పెదకూరపాడు మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్యకు సీఎం చంద్రబాబు సూచించారు . పెదకూరపాడు మండలంలో పార్టీని బలోపేతం చేయాలని రానున్న పంచాయతీ ఎన్నికల్లో మండలంలో అన్నిచోట్ల తెలుగుదేశం పార్టీ జెండా ఎగరాలని చంద్రబాబు అన్నారు . చంద్రబాబును కలిసిన సందర్భంలో బ్రహ్మయ్య చంద్రబాబు దండం పెడుతూ సంతోషం వ్యక్తం చేశారు. మొన్న అమరావతి గ్రామంలో క్యాంటీన్ కి హాజరైన సందర్భంలో బ్రహ్మయ్య చంద్రబాబును కలిశారు.

# చీరాల టూ టౌన్ సీఐగా ఆమవరపు శశికుమార్ బాధ్యతలు స్వీకరణ




చీరాల, ఏప్రిల్ 16 (క్రైమ్ కౌంటర్): చీరాల టూ టౌన్ పోలీస్ స్టేషన్ నూతన సీఐగా ఆమవరపు శశికుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాంతంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. నేరాల నియంత్రణ కోసం కట్టుదిట్టమైన చర్యలు చేపడతామని, ప్రజలు పోలీసులతో సహకరించాలని కోరారు. అలాగే ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పని చేస్తానని, సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

క్రైం కౌంటర్ ప్రకాశం

శుక్రవారం 17 ఏప్రిల్ 2026

# అగ్ని ప్రమాదాలపట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి!





**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా ప్రమాదాలను గురించి పట్టణములోని విక్కిరాల పేట రోడ్ లో ఉన్న వెంకటాద్రి అపార్ట్మెంట్ , ఓవీ రోడ్ లో ఉన్న పోలీస్ పెట్రోల్ బంకు సిబ్బందికు గురువారం అవగాహన కల్పించారు. అగ్నిమాపక శాఖ కేంద్ర కార్యాలయ అధికారిఎం.చంద్రమౌళిమాట్లాడుతూ అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. కేసరగుంట కాలనీలో గుడిసెల ప్రజలకు అగ్ని ప్రమాదాలు జరగ కుండా నివారణ చర్యలను తెలియజేశారు.ఎక్కడైనా సరే అగ్ని ప్రమాదం జరిగితే వెంటనే అగ్నిమాపక శాఖ వారికి సమాచారంను తెలియజేయాలన్నారు.అగ్నిమాపక శాఖ యొక్క వారోత్సవాల ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# పాఠశాలలో జల్ పఖ్వాడా ప్రతిజ్ఞ



**క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా....**కంభం: స్థానిక గవర్నమెంట్ హైస్కూల్లో గురువారం విద్యార్థులు జల్ పఖ్వాడా ప్రతిజ్ఞ చేశారు. ప్రతి నీటి చుక్కను ఆదా చేసి,జాగ్రత్తగా వినియోగిస్తామని,నీటిని వృథా చేయమనీ, నీటి సంరక్షణకు ప్రోత్సహిస్తామనీ,వర్షపు నీటిని సేకరించే చర్యలను ప్రోత్సహిస్తామనీ, భవిష్యత్ తరాల జల సంరక్షణకై తమ వంతు కృషి చేస్తామంటూ ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో ఎంఈవో అబ్దుల్ సత్తార్ పాల్గొని మానవాళికి నీటి ఆవశ్యకతను గురించి విద్యార్థులకు వివరించారు.....

# స్కంధపురి సేవా సమితి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**స్కంధపురి సేవా సమితి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద చలివేంద్రం ఏర్పాటు చేసి మండుటెండల్లో కష్టపడి పనిచేసి జీవనం కొనసాగిస్తున్న పేద ప్రజలకు తాగు నీరు అందుస్తూ, దాతల సహాయంతో వారంలో దాదాపుగా 4 రోజులు చల్లని మజ్జిగ పంపిణీ చేయడం జరుగనున్న ది. కొండముడుసుపాలెం గ్రామానికి చెందిన పొడపాటి రాజా అన్న పొడపాటి మహేంద్రగా(మీ సేవ ఊ ఎల్ ఐ సి) కుమారుడు పొడపాటి సాయి వత్సఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 462 మార్కులు సాధించిన శుభసందర్భంలో స్కంధపురి సేవా సమితి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది.ఇలాగే ప్రతి ఒక్కరూ సేవా స్ఫూర్తితో మన స్కంధపురి లో భాగం కావాలని స్కంధపురి సేవా సమితి ఛైర్మెన్ పువ్వాడి మౌనిక ఒక ప్రకటనలో తెలియ జేశారు.

# పురపాలక అధికారులపై ఎమ్మెల్యే ఇంటూరి అసహనం



**క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్ ,**పట్టణంలోని 13.వ వార్డులో ఉన్న బండపాలెం, రామ్ నగర్, ఆనందపురం రోడ్డు., 14- 16 , వార్డుల్లోని పలు డ్రైనేజీ కాలువలను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గురువారం ఉదయం క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పడకేసిన పారిశు ధ్యం పై మున్సిపల్ బాధ్యులను నిలదీశారు. వారి కార్యశీలతపై అసహనాన్ని వ్యక్తం చేశారు. మీ ప్రవర్తన మార్చుకోండి!.. మీరేం చిన్నపిల్లలు కాదు, పదేపదే చెప్పించుకోవడానికి., అని ఆయన వారిని సున్నితంగా మందలించారులి. మురుగు కాలువలు 10. రోజులకు ఒకసారి క్లీన్ చేయాలని సిబ్బందికి సూచించారు. కొన్ని ప్రదేశాలలో కాలువలు రెండు నెలలైనా క్లీన్ చేయడం లేదని ఆయన దృష్టికి స్థానికులు సమస్యను తీసుకురాగా, దీనిపై స్పందిస్తూ, మురికి కాలువల్లో మురుగు గడ్డ కట్టి ప్రవాహ రహితంగా ఉన్నాయంటే, ఇవి తీసి రెండు నెలలు అయి ఉంటుందని మున్సిపల్ బాధ్యులను ప్రశ్నించగా, వారు ఈ మధ్యే కాలువలను క్లీన్ చేశామని బుకాయించడంతో., నేనేమి అమెరికా నుండి రాలేదు! నేను క నిర్మాణరంగంలోనే ఉన్నాను అని ఆయనమున్సిపల్ అధికారులకు చురక ల0టిచ్చారు. కాలువలు ఆక్రమించి, బంకులు పెట్టి వ్యాపారం చేస్తున్న స్థానికులను బంకులు తొలగించాలని, కాలువల సక్రమ నిర్వహణకు అడ్డంకులుగా ఉన్న బంకులను వెను వెంటనే తొలగించేలా కార్యాచరణకు సిద్ధం కావాలని ఇటు బంకుల నిర్వాహకుల కు అటు పురపాలకులకు సూచించారు. అవసరమైన చోట నూతన మురికి కాలువల నిర్మాణానికి ఉపక్రమించాలని ఆయన ఆదేశించారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ సురక్షితంగా గమ్యం చేరండి



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** పట్టణంలోని శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ,చట్ట విరుద్ధ కార్యకలాపాలను అరికట్టడమే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు డీఎస్పీ బాల సుబ్రహ్మణ్యం సూచనలతో సీఐ అన్వర్ బాషా ఆధ్వర్యంలో టౌన్ ఎస్సై నాగరాజు, రూరల్ ఎస్సై బాలకృష్ణ, ఉలవపాడు ఎస్సై సుబ్బారావు మరియు స్పెషల్ పార్టీ సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి పట్టణంలో విస్తృతంగా తనిఖీలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానిత ప్రదేశాలు, అనుమానిత వ్యక్తుల గృహాలు, పార్సెల్ ఆఫీసుల్లో తనిఖీలు చేశారు. గంజాయి ఇతర మాదక ద్రవ్యాల నిల్వ, విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ తనిఖీలను నిర్వహించారు. అదేవిధంగా ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాలైన ఆర్టీసి బస్టాండ్ ముఖ్య కూడళ్ల వద్ద తనిఖీలను నిర్వహించి, అక్కడ ఉన్న అనుమానిత వ్యక్తులు వస్తువులను పరిశీలించారు. అనుమానాస్పద వ్యక్తుల వివరాలు సేకరించి, వారి వేలిముద్రలను ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ ద్వారా తనిఖీ చేయటం నేర నియంత్రణకు జిల్లా పోలీసులు పటిష్ట చర్యలనుతీసుకుంటున్నారు. పట్టణంలోని లాడ్జీలను తనిఖీ చేసి, లాడ్జ్ యజమానులకు బస చేసే వ్యక్తుల ఆధార్ కార్డులు మరియు ఇతర వివరాలను నమోదు చేసే విధంగా సరైన రిజిస్టర్ నిర్వహించాలని సూచించారు. రికార్డులు నిర్వహించని పక్షంలో చట్టపరమైన చర్యలను తీసుకుంటామని హెచ్చరించారు. చట్టవిరుద్ధంగా గదులు ఇవ్వరాదని, అనుమానాస్పద వ్యక్తులు బస చేసినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. తదుపరి, కందుకూరు పట్టణానికి వచ్చే ప్రధాన మార్గాలలో వాహనాల తనిఖీలను నిర్వహించి, హెల్మెట్ లేకుండా లేదా సరైన పత్రాలు లేని వాహనదారులపై చర్యలు తీసుకొని రూ. 25,000/- జరిమానా విధించారు. ఈ సందర్భంగా సిఐ అన్వర్ బాషా మాట్లాడుతూ, కందుకూరు పరిధిలో అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించినప్పుడు లేదా ఏదైనా అసాంఘిక కార్యక్రమాలు జరిగిన వెంటనే పోలీసులకు,డయల్ - 112 సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సాధ్యమైనంత వరకు అందరూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి అని ప్రజలకు తెలియ జేశారు.

# హెల్త్ స్వచ్ఛంద సంస్థకు 25 కుర్చీలు ఉచితంగా పంపిణీ చేసిన ఒంగోలు వన్ టౌన్ సిఐ వై.నాగరాజు

**క్రైమ్ కౌంటర్ న్యూస్.... ప్రకాశం జిల్లా....** హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులు, సెక్స్ వర్కర్స్, ట్రాంజెండర్స్ పట్ల వివక్షత విడనాడాలని వారి హక్కులకు ఎక్కడ భంగం కలకుండా వారు సమాజంలో గౌరవప్రదంగా జీవించే విధంగా అందరూ వారికి సహాయ సహకారాలు అందించాలని అప్పుడే వారి హక్కుల వారికి లభించినట్లని హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులు, సెక్స్ వర్కర్స్, ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని అవకాశాలు సద్వినియోగం చేసుకున్నందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ మేదరమెట్ల ప్రాజెక్టర్ బి వి సాగర్ పేర్కొన్నారు ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి హెల్ప్ స్వచ్ఛంద సంస్థ రెండు దశాబ్దాలపైగా హెచ్ఐవి ఎయిడ్స్ బాధితుల కొరకు సెక్స్ వర్కర్స్ కొరకు ట్రాంజెండర్స్ కొరకు వారి హక్కుల కొరకు వారికి అభ్యర్థి సేవలందించడంలో వారి పిల్లలకు విద్య వైద్యం అందించడంలో క్షేత్రస్థాయి వరకు నిరంతరం పనిచేస్తుందని అద్దంకి,మార్టూరు, నాగులప్పలపాడు, కొరిశపాడు మండలాల్లో డి. ఐ.సి (డ్రాప్ ఇన్ సెంటర్స్ పెట్టి) ఈ కేంద్రాలకు సెక్స్ వర్క్స్, హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులు, ట్రాంజెండర్స్ ఈ సెంటర్ కి చిన్న చిన్న సమావేశలు ఏర్పాటు చేసుకుని వారికి ఏ విధమైన ప్రభుత్వ పథకాలు ఉన్నాయి చర్చించుటకు ఈ డి ఐ సి లకు వచ్చి సమావేశాలు ఏర్పాటు వారు కూర్చునట్టుకు కుర్చీలు లేవు అని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.వి.సాగర్ ఒంగోలు వన్ టౌన్ సీఐ వై.నాగరాజు దృష్టికి తీసుకుని




వెళ్ళగానే వెంటనే స్పందించిన సి. ఐ నాగరాజు అద్దంకి మార్టూరు కోరిసపాడు, నాగులుప్పలపాడు హెల్ప్ డి ఐ సి లకు ఈ రోజు 25 కుర్చీలు ఉచితం గా హెల్ప్ పి. డి బి. వి సాగర్ మరియు సిబంది అయినా హెల్ప్ యు ప్రోగ్రాం మేనేజర్ డి దుర్గా సురేంద్ర ఎం.. ఈ. ఏ పి.మహేష్ అద్దంకి మార్టూరు నాగులప్పలపాడు, కోరిసపాడు మండలాల్లో ఓవర్డబ్ల్యూలు వి మల్లేశ్వరి ఎం మాలేశ్వరి, టీ దుర్గ భవాని ఆర్ కృష్ణ వేణి, ఫమీద అందజేయనుంది చేయటం జరిగింది. ఉచితం గా కుర్చీలుడ పంపిణీ చేసిన ఒంగోలు వన్ టౌన్ సి. ఐ.వై నాగరాజు హెల్ప్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది అభినందించారు...

# ప్రభుత్వ బడిలో చదువుకో.. తలరాతను మార్చుకో



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**ప్రభుత్వ బడిలో చదువుకో.. తలరాతను మార్చుకో అంటూ పట్టణంలోని అమలనాధుని వారిపాలెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారులు గురువారం ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా వీధుల్లో తిరిగి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంఈఓ లు ఎం. నాగకుమార శర్మ, కె. సుబ్బారెడ్డి లు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. దీనిలో భాగంగా రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మనబడి - జ్ఞానబాట కార్యక్రమం పేరిట ఈ నెల 10 నుంచి 18 వ తేదీ వరకు విద్యావారోత్సవాలు నిర్వహిస్తుందన్నారు. విద్యార్థుల నమోదు శాతం పెంచడం, ప్రభుత్వ పాఠశాలల్లో చేరికలను ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అన్నీ రకాల వసతులను కల్పించిందన్నారు. బడిఈడు పిల్ల లందరినీ ప్రభుత్వ బడుల్లో చేర్పించి వారి విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక వసతులు, సాంకేతిక పరిజ్ఞానం, నాణ్యమైన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను అందిస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే అర్హులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన బోధన అందుతుందని, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకుని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాల ముద్దు.. ప్రైవేట్ పాఠశాల వద్దు, ప్రభుత్వ బడి - అమ్మ ఒడి, సర్కారు బడి పిల్లలు సత్తా గలిగిన పిడుగులు, ప్రభుత్వ బడి లో చేర్చు మీ పిల్లవాడి తలరాత మార్చు, ప్రభుత్వ పాఠశాలలు - మీ పిల్లల భవిత కు పునాదులు, మన ఊరు, మన బడిని మనమే కాపాడుకుందాం.. అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సీఆర్ఎంటీలు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.







**క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా.....**ప్రకాశం మరియు మార్కాపురం జిల్లాల్లో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసుల ముందడుగు బ్లాక్ స్పాట్‌లు, గ్రామాల నుంచి నేషనల్ హైవేకు కలిసే జంక్షన్లు, ప్రమాదకర మలుపుల్లో కుంభాకార దర్పణాల ఏర్పాటుప్రకాశం మరియు మార్కాపురం జిల్లాల్లో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు జిల్లా పోలీస్ శాఖ పలు చర్యలు చేపట్టింది. అందులో భాగంగా ప్రమాదాలు తరచుగా జరుగుతున్న ప్రదేశాలు, ముఖ్యంగా బ్లాక్ స్పాట్‌లుగా గుర్తించిన ప్రాంతాల్లో కుంభాకార దర్పణాలు (జశీఅజవఇ వీఱతీ-తీశీతీం) అమర్చడం ద్వారా వాహనదారుల భద్రతను పెంచే దిశగా జిల్లా ఎస్పీ శ్రీ వి.హర్షవర్ధన్ రాజు,ఐపీఎస్., చర్యలు తీసుకున్నారు.జిల్లా ఎస్పీ , ఆదేశాల మేరకు ప్రప్రమాదకరమైన మలుపులు, జంక్షన్లు, టి.జంక్షన్,వై జంక్షన్, యు టర్న్, విజిబిలిటీ తక్కువగా ఉన్న ప్రదేశాలను గుర్తించారు. ఈ ప్రాంతాల్లో వాహనదారులకు ఎదురుగా వచ్చే వాహనాలు సులభంగా కనిపించేలా కుంభాకార దర్పణాలు (జశీఅజవఇ వీఱతీతీశీతీం) పై సైన్ బోర్డు కనిపించే విధంగా ఏర్పాటు చేశారు. ఈ దర్పణాలు వాహనదారులకు ముందస్తు అవగాహన కల్పించి, ప్రమాదాలను నివారించడంలో ఏంతో ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు.ఈ దర్పణాలను సరైన విధంగా ఎలా అమర్చాలి, వాటి ఎత్తు, కోణం, స్థాన ఎంపిక వంటి అంశాలపై పోలీస్ అధికారులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక డెమో కార్యక్రమముని గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో తెలిపారు. ఈ డెమోలో ట్రాఫిక్ నిర్వహణలో పాటించాల్సిన ప్రమాణాలు, రోడ్డు భద్రతకు సంబంధించిన ముఖ్య సూచనలు వివరించబడినాయి. ఫీల్డ్‌లో పనిచేసే అధికారులకు ప్రాక్టికల్‌గా చూపిస్తూ, దర్పణాల సరైన వినియోగంపై పలు సూచనలు అందించారు. ప్రమాదాలను పూర్తిగా నివారించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, జిల్లా పోలీస్ శాఖ తీసుకుంటున్న ఈ చర్యలకు ప్రజల సహకారం కూడా అవసరమని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ, వేగ నియంత్రణ పాటించడం, మలుపులు వద్ద జాగ్రత్తగా వాహనాలు నడపడం, రోడ్డు పరిస్థితులను గమనించడం వంటి అంశాలను కచ్చితంగా అనుసరించాలని సూచించారు.....

# నేర నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టిన ప్రకాశం జిల్లా పోలీసులు

**లాడ్జీలు, బస్టాండ్‌లలో పోలీసుల తనిఖీలు...చట్ట వ్యతిరేక/అసాంఘిక కార్యకలాపాలకు తావిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవు.**

**రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ సురక్షితంగా గమ్యం చేరండి.**

**లాడ్జి, హోటల్స్ అనుమానాస్పదంగా అన్పిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి.**

**క్రైమ్ కౌంటర్ న్యూస్ .. ప్రకాశం జిల్లా....** శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ,చట్ట విరుద్ధ కార్యకలాపాలను అరికట్టడమే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్., ఆదేశాల మేరకు, కందుకూరు డీఎస్పీ శ్రీ బాల సుబ్రహ్మణ్యం సూచనలతో కందుకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ అన్వర్ బాషా , ఆధ్వర్యంలో కందుకూరు టౌన్ ఎస్సై నాగరాజు, కందుకూరు రూరల్ ఎస్సై బాలకృష్ణ, ఉలవపాడు ఎస్సై సుబ్బారావు మరియు స్పెషల్ పార్టీ సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి కందుకూరు పట్టణంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానిత ప్రదేశాలు, అనుమానిత వ్యక్తుల గృహాలు, పార్సెల్ ఆఫీసుల్లో తనిఖీలు చేశారు. గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల నిల్వ, విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ తనిఖీలు కూడా నిర్వహించారు. అదేవిధంగా ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాలైన ూ్రాూ=ుజ బస్టాండ్ మరియు ముఖ్య కూడళ్ల వద్ద తనిఖీలు నిర్వహించి, అక్కడ ఉన్న అనుమానిత వ్యక్తులు మరియు వస్తువులను పరిశీలించారు. అనుమానాస్పద వ్యక్తుల వివరాలు సేకరించి, వారి వేలిముద్రలను ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ ద్వారా తనిఖీ చేయటం నేర నియంత్రణకు జిల్లా పోలీసులు పటిష్ట చర్యలు తీసుకుంటున్నారు. అలాగే పట్టణంలోని లాడ్జీలను తనిఖీ చేసి, లాడ్జ యజమానులకు బస చేసే వ్యక్తుల ఆధార్ కార్డులు మరియు ఇతర వివరాలను నమోదు చేసే విధంగా సరైన రిజిస్టర్ నిర్వహించాలని సూచించారు. రికార్డులు నిర్వహించని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చట్టవిరుద్ధంగా గదులు ఇవ్వరాదని, అనుమానాస్పద వ్యక్తులు బస చేసినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. తదుపరి, కందుకూరు పట్టణానికి వచ్చే ప్రధాన మార్గాలలో వాహనాల తనిఖీలు నిర్వహించి, హెల్మెట్ లేకుండా లేదా సరైన పత్రాలు లేని వాహనదారులపై చర్యలు తీసుకొని రూ. 25,000/- జరిమానా విధించారు. ఈ సందర్భంగా కందుకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ అన్వర్ బాషా , మాట్లాడుతూ, కందుకూరు పరిధిలో అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించినప్పుడు లేదా ఏదైనా అసాంఘిక కార్యక్రమాలు జరిగిన వెంటనే పోలీసులకు,డయల్ -112 సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి





చేశారు. సాధ్యమైనంత వరకు అందరూ కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి అని ప్రజలకు తెలియజేసినారు.....

# మార్కాపురం పట్టణంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు..

## పన్ను వసూళ్ల నిర్లక్ష్యంపై మున్సిపల్ సిబ్బంది పై మండిపాటు..





**క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా....**మార్కాపురం పట్టణంలో గురువారం జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముందుగా మున్సిపాలిటీ కార్యాలయానికి వెళ్ళి కౌన్సిల్ ఛాంబర్, కార్యాలయ ఆవరణను పరిశీలించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ఛాంబర్ కు వెళ్ళి రికార్డులను పరిశీలించి, పన్ను వసూళ్ల తీరు పై అసహనం వ్యక్తం చేశారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం వసూలు పూర్తిగా తగ్గిపోయాయన్నారు. ఈ విషయంలో మున్సిపల్ సిబ్బంది నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండి పడ్డారు. ప్రతినెల సచివాలయం సిబ్బంది కి టార్గెట్లు ప్రకటించి తనకు రిపోర్టు పంపాలని కమిషనర్ ను ఆదేశించారు. అనంతరం పట్టణంలోని 16వ సచివాలయానికి చేరుకొని అక్కడ సైతం రికార్డులు పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. పన్ను వసూళ్ల లో నిర్లక్ష్యం చేయకుండా ముందుకు సాగాలన్నారు. అక్కడి నుంచి ఎస్ వి కె పి కళాశాల నుంచి మార్కెట్ యార్డ్ వరకు రోడ్డు మధ్యలో నాటిన మొక్కలను పరిశీలించారు. మొక్కలు ఎండిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అదేవిధంగా ఎండిపోయిన మొక్కలు స్థానంలో కొత్త వాటి నాటాలన్నారు. అనంతరం తర్లుపాడు రోడ్డు లోని నీటి ట్యాంక్ వద్దకు వచ్చి... నీటి శుద్ధి కేంద్రాలు లు, ఫిల్టర్ బెడ్ల ను పరిశీలించారు. నీటి పంపింగ్, నీటి నాణ్యత పరీక్షల విధానాన్ని మున్సిపల్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వేసవి లో లేకేజి ల సమస్యలు లేకుండా స్వచ్ఛమైన నీటిని పట్టణ ప్రజలకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, ఏఈ భూపాల్ రెడ్డి, సర్వేయర్ సంజీవయ్య, ఇతర మున్సిపల్ సిబ్బంది ఉన్నారు....

# స్వీయ జన గణన నమోదు ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి




**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు**,జనాభా గణన 2027 లో భాగంగా ఈ దఫా కొత్తగా స్వీయ గణన ప్రవేశ పెట్టడం జరిగింది. ఏప్రిల్ 16 నుండి 30 వరకు స్వీయ గణనకు అవకాశం ఉన్న దృష్ట్యా, దీని గురించి ప్రజలలో విస్తృతంగా అవగాహన కల్పించే దానికి గాను ఎమ్మెల్యేఇంటూరి నాగేశ్వరరావు తమ గృహానికి సంబంధించి, స్వీయ గణన చేసుకోవడం ద్వారా నియోజకవర్గంలోని ప్రజలకు సెల్ఫ్ ఎన్యూమరేషన్ గురించి విస్తృత అవగాహన కల్పించారు. జిల్లా సెన్సస్ అధికారి డీఆర్వో బి. చిన ఓబులేసు హాజరయ్యారు, ఎమ్మెల్యే మాట్లాడుతూ జనాభా గణన కార్యక్రమం 16 సంవత్సరాల తర్వాత చేపట్టబోతున్నారనీ, అత్యంత ప్రాముఖ్యం ఉన్నటువంటి ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రజలు భాగస్వాములై సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసుకోవడం ద్వారా సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ కె.అనూషా, తహసీల్దార్ పి.మురళీ, అధికారులు పాల్గొన్నారు.


# అమలనాధునివారి పాలెంలో గ్రాడ్యుయేషన్ డే



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు**,మోడల్ ప్రైమరీ స్కూల్ అమలనాధుని వారి పాలెం లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. హరిణి ప్రజా వైద్యశాల డాక్టర్ మల్లికార్జున ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి వినూత్న కార్యక్రమాలు అమలు చేయడం ఇదే ప్రథమం అని పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందిని అభినందించారు. మండల విద్యాశాఖ అధికారి నాగ కుమార శర్మ మాట్లాడుతూ మనబడి జ్ఞనబాట ద్వారా ప్రభుత్వం ఎన్రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహిస్తుందని బడి ఈడుగల పిల్లలందరినీ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్య పొందవలసిందిగా తల్లిదండ్రులను కోరారు. మండల విద్యాశాఖ అధికారి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య అందిస్తున్నారని విద్య కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు ఏర్పాటు చేసిందని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి బలోపేతం చేయాలని కోరారు. పాఠశాలలో ఐదవ తరగతి నుండి ఆరో తరగతికి ప్రమోట్ అయిన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. పిల్లలందరూ చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఐదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 1500 రూపాయల నగదు బహుమతిని ఉపాధ్యాయురాలు శారదా దేవి ఇవ్వడం జరిగింది. అనంతరం ప్రధానోపాధ్యాయులు సుభాషిణి మాట్లాడుతూ విద్య యొక్క ఆవశ్యకత వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిఎల్ నరసింహం , కేవై కోటయ్య, ప్రసన్న కుమారి, సీఆర్ఎంటీలు రమణారెడ్డి, ప్రతిభ, శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజీనామా చేస్తాం, డబ్బులివ్వండి: సుమన్ సవాల్

**ఏప్రిల్ 16 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఎన్నికల్లో ఖర్చు చేసిన డబ్బులు వెనక్కి ఇస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తామని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కుమారుడు సుమన్ సవాల్ విసిరారు. రాష్ట్రంలో దళితులకు, అగ్రవర్ణాలకు వేర్వేరు న్యాయాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. సత్యవేడు నియోజకవర్గానికి గంగా ప్రసాద్‌ను ఇన్‌ఛార్జ్‌గా నియమించాలని, లేదంటే గౌరవం లేని పదవి తమకెందుకు అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం తిరుపతిలో ఎమ్మెల్యే ఎన్నికలకు రూ.100 కోట్లు ఖర్చు చేసిందని, సత్యవేడు నుంచి గ్రావెల్, ఇసుక అక్రమంగా తమిళనాడుకు తరలిపోతున్నాయని ఆరోపించారు.



శుక్రవారం 17 ఏప్రిల్ 2026

క్రైం కౌంటర్
విజయవాడ

# ప్రపంచ వారసత్వ దినోత్సవ వేడుకలు..

మూడు రోజులపాటు జరగనున్న వేడుకలు ఏప్రిల్ 18న ప్రారంభం..
మన ఘన వారసత్వ సంపదను భావితరాలకు అందిద్దాం..
-జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**ఎన్టీఆర్ జిల్లా,కొండపల్లి మున్సిపాలిటీ,ఏప్రిల్ 16(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** రాష్ట్ర పర్యాటక ఎన్‌టీఆర్ జిల్లా అధికార యంత్రాంగం, జిల్లా పర్యాటక ప్రాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 18న ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలను వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. కలెక్టర్ లక్ష్మీశ గురువారం జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి రెవెన్యూ, పర్యాటకం, పోలీసు, వైద్య ఆరోగ్యం, మునిసిపల్, విద్యుత్, అగ్నిమాపక తదితర సమన్వయ శాఖల అధికారులతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. అనంతరం కొండపల్లిలోని కొండపల్లి బొమ్మల ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ప్రాంతాన్ని సందర్శించారు. కొండపల్లి బొమ్మల మేళాకు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమాలకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 18వ తేదీ ఉదయం కొండపల్లి ఖిల్లాపైకి హెరిటేజ్ ట్రెక్కింగ్ ఉంటుందని కలెక్టర్ తెలిపారు. మినీ మారథాన్, సైక్లింగ్, యోగా సెషన్స్, సంప్రదాయ క్రీడలు వంటివి కూడా వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వేడుకల్లో భాగంగా కొండపల్లిలో కొండపల్లి బొమ్మలతో మేళా కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని.. ఇది 18వ తేదీ మొదలు మూడు రోజుల పాటు కొనసాగుతుందని వెల్లడించారు. వారసత్వ సంస్కృతి, ఆధునిక జెన్ జెడ్, పండగలు, సుస్థిర అభివృద్ధి తదితర అంశాలపై మార్చి 8న కొండపల్లి బొమ్మల పోటీ నిర్వహించడం జరిగిందని.. ఇందులోని విజేతలకు కొండపల్లి బొమ్మల మేళా కార్యక్రమం సందర్భంగా రూ. లక్ష విలువైన బహుమతులు, సర్టిఫికెట్లు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్ (ఐఎన్‌టీఏసీహెచ్) భాగస్వామ్యంతో విజయవాడ నగరంలో హెరిటేజ్ వాక్ కార్యక్రమాన్ని కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా 18వ తేదీ రాత్రి ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానం పక్కన ఖాళీ స్థలంలో సంగీత ఝరి మ్యూజికల్ ఈవెంట్‌తో సంస్కృతీ వారసత్వానికి పట్టంకట్టే కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమాల్లో ఇన్‌టాక్, రెడ్‌క్రాస్, వాసవ్య మహిళా మండలి, గాంధీ స్మారకనిధి, కొండపల్లి ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ సొసైటీ తదితర సంస్థలు కూడా భాగస్వామ్యమవుతున్నట్లు వివరించారు.

## అనుమతికి మించి రవాణా చేసే వాహనాలపై ఉక్కుపాదం - సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. సుబ్రహ్మణ్యం



**ఎన్టీఆర్ జిల్లా,ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 16(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** నిబంధనలకు విరుద్ధంగా పరిమితికి మించి లోడ్‌తో ప్రయాణించే వాహనాలపై ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు,ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం సుబ్రహ్మణ్యం ఇబ్రహీంపట్నంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.ప్రమాదాల నివారణే లక్ష్యంగా ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం పర్యవేక్షణలో జరిగిన ఈ తనిఖీల్లో, కంపెనీ నిర్దేశించిన పరిమితికి మించి ఓవర్ లోడ్‌తో వెళ్తున్న టిప్పర్లను మరియు రక్షణ కోసం పట్టా (కవర్) కట్టకుండా వెళ్తున్న లారీలను పోలీసులు అడ్డుకున్నారు.ఇటువంటి వాహనాల వల్ల ద్విచక్ర వాహనదారులు, కార్ల ప్రయాణికులు, పాదాచారులు తీవ్ర ప్రమాదాలకు గురవుతున్నారని సెర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం సుబ్రహ్మణ్యం ఈ సందర్భంగా తెలిపారు.డ్రైవర్లు, యజమానులకు హెచ్చరిక నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలను గుర్తించి,జరిమానాలు వీధిస్తాం అన్నారు. అనంతరం సీఐ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించని వారిపై ఇకనుంచి కఠిన చర్యలు ఉంటాయి.ప్రాణనష్టం జరగకుండా ప్రతి ఒక్కరూ పోలీసుల ఆదేశాలను పాటించాలి" అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ భువనగిరి రాజు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పునర్విభజన బిల్లు వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదు: ఎంపీ పురందేశ్వరి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 క్రైమ్ కౌంటర్ న్యూస్):** లోక్‌సభలో ప్రవేశపెట్టిన నియోజకవర్గాల పునర్విభజన , 131వ రాజ్యాంగ సవరణ బిల్లులపై జరిగిన చర్చలో రాజమహేంద్రవరం బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడారు. ఈ చారిత్రక బిల్లులకు పూర్తి మద్దతు ప్రకటించిన ఆమె, మహిళా రిజర్వేషన్ల అమలులో గత ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టారు.

ఎన్టీఆర్ వారసత్వాన్ని స్మరిస్తూ..

ప్రసంగం ప్రారంభంలో ఆమె తన తండ్రి, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు మహిళా సాధికారత కోసం చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. నాలుగు దశాబ్దాల క్రితమే ఆస్తిలో కుమార్తెలకు సమాన హక్కులు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌దేనని పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు, మహిళా విశ్వవిద్యాలయం, మహిళా పోలీస్ స్టేషన్ల ఏర్పాటు వంటి విప్లవాత్మక నిర్ణయాలను ఆయన తీసుకున్నారని సభకు వివరించారు.

దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలపై స్పష్టత

నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభ సీట్లను కోల్పోతాయన్న ఆందోళనలపై ఆమె స్పందించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రణాళిక ప్రకారం, లోక్‌సభ స్థానాల సంఖ్యను 50 శాతం పెంచడం వల్ల ఏ రాష్ట్రానికి ఉన్న ప్రస్తుత సీట్లు తగ్గవని భరోసా ఇచ్చారు.

2011 జనాభా లెక్కల ప్రకారం సీట్ల పెంపు ఉండటం వల్ల రాజకీయ సమతుల్యత దెబ్బతినదని, దక్షిణాది రాష్ట్రాల గొంతు పార్లమెంట్‌లో బలంగానే ఉంటుందని స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయడంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం గతంలో తీవ్ర జాప్యం చేసిందని పురందేశ్వరి విమర్శించారు.

1996 నుంచి పెండింగ్‌లో ఉన్న ఈ బిల్లును 2010లో రాజ్యసభ ఆమోదించినా,




లోక్‌సభలో ప్రవేశపెట్టడానికి కాంగ్రెస్‌కు మనసు రాలేదని ఎద్దేవా చేశారు. ఇప్పుడు ప్రధాని మోదీ ఈ బిల్లును యుద్ధ ప్రాతిపదికన అమలు చేస్తుంటే, విపక్షాలు అనవసరపు రాజకీయ కారణాలతో అడ్డుకోవాలని చూడటం సరికాదన్నారు.

మహిళా సాధికారతకు నిదర్శనం మహిళా రిజర్వేషన్ల అమలు వల్ల దేశాభివృద్ధిలో మహిళలు కేవలం భాగస్వాములుగా మాత్రమే కాకుండా, నిర్ణేతలుగా మారతారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఈ బిల్లు మహిళలకు రాజకీయ న్యాయం చేకూరుస్తుందని పేర్కొన్నారు. పునర్విభజన ప్రక్రియలో ప్రతి రాష్ట్రం గొంతు వినబడుతుందని, పబ్లిక్ హియరింగ్స్ ద్వారా ప్రజల అభిప్రాయాలను తీసుకుంటామని ఆమె తెలిపారు. ఈ చారిత్రక ఘట్టంలో భాగస్వామ్యం కావడం గర్వంగా ఉందని చెబుతూ ఆమె తన ప్రసంగాన్ని ముగించారు.

## పాఠశాలల్లో మౌలిక సదుపాయాల పనులను ఎస్ఎమ్‌సీలకు అప్పగించండి: మంత్రి లోకేశ్



**అమరావతి, ఏప్రిల్ 16 క్రైమ్ కౌంటర్ న్యూస్):** పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులతో మంత్రి నారా లోకేశ్ ఉండవల్లిలోని నివాసంలో గురువారం సమీక్ష నిర్వహించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల పనులను ఎస్ఎమ్‌సీలకు అప్పగించాలని అధికారులను ఆదేశించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలను 3 స్టార్‌కు చేర్చేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో ప్రవేశాల పెంపుదలకు డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించాలని చెప్పారు. ప్రభుత్వ కాలేజీల్లో అత్యుత్తమ మార్కులపై ప్రచారం కల్పించాలని అధికారులను మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు.నాణ్యమైన విద్యా బోధనకు ముఖ ఆధారిత హాజరు ఉపయుక్తంగా ఉంటుందని చెప్పారు. ఉన్నత విద్యా సంస్థల్లో మరింత పారదర్శకత కోసం వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు చేయనున్న ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్ విషయంలో పకడ్బందీ చర్యలు చేపట్టాలని మంత్రి నారా లోకేష్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ అన్ ఎయిడెడ్ డిగ్రీ, ఇంజనీరింగ్ తదితర ఉన్నత విద్యా సంస్థల వివరాలతో పాటు సిబ్బంది, విద్యార్థుల ముఖ ఆధారిత గుర్తింపు కోసం ఇప్పటివరకు చేపట్టిన చర్యలపై మంత్రి ఆరా తీశారు.

# జువ్వలదిన్నె హార్బర్ పనులపై విచారణకు సిద్ధమా.. జగన్‌కు ఎమ్మెల్సీ సవాల్



**నెల్లూరు, ఏప్రిల్ 16:** సాగర్ డిఫెన్స్ అకాడమీపై వైసీపీ అపోహలు సృష్టిస్తోందని ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జగన్ చూపించిన కాల్ డేటాలో ఏమి లేదని.. సంక్రాంతి, జనవరికి కాల్స్ మాట్లాడితే తప్పా అని ప్రశ్నించారు. ఇస్కపల్లి పల్లిపాలెంలో వైసీపీ బెట్టింగ్‌లకు పాల్పడుతుంటే.. పోలీసుల విజ్ఞప్తి మేరకు పెద్ద కాపు తోటయ్యతో బీఎంఆర్ మాట్లాడినట్లు తెలిపారు. గ్రామాల్లో బెట్టింగ్ వల్ల గొడవలు జరగకూడదని మాట్లాడితే తప్పా అని నిలదీశారు

మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డిని చంపిన తర్వాత జగన్ భార్యకు తొలి కాల్ వచ్చిందని.. అలాంటి కాల్స్ తాము మాట్లాడలేదని స్పష్టం చేశారు. తల్లి, చెల్లి శీలాన్ని సొంత సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయించిన దుర్మార్గుడు జగన్ అని మండిపడ్డారు. జగన్ సంస్కారం గురించి మాట్లాడి తమ స్థాయిని దిగజార్చుకోలేమని అన్నారు. ఫిషింగ్ హార్బర్ కాంట్రాక్టర్ వైసీపీ ఎంపీ మేడా రఘునాథ్ రెడ్డే అని ఆరోపిస్తూ, హార్బర్ పనులపై విజిలెన్స్ ఎంక్వైరీకి జగన్ సిద్ధమా అని ఎమ్మెల్సీ బీద రవిచంద్ర సవాల్ విసిరారు.

జగన్ పర్యటనలు.. గొడవలు సృష్టించేందుకే: కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి నిన్న(బుధవారం) జగన్ నోటికొచ్చినట్లు మాట్లాడారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి విమర్శించారు. చంద్రబాబుకు వార్నింగ్ ఇచ్చే స్థాయి జగన్‌కు ఉందా అని ప్రశ్నించారు. ఇలాంటి భాష మాట్లాడటం వల్లే వైసీపీ 11 సీట్లకు పరిమితమైందని అన్నారు. గొడవలు సృష్టించేందుకే జగన్ పర్యటనలు చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గాల నుంచి బస్సులు పెట్టి సామాన్య జనాలను తరలించి మత్స్యకారులు వచ్చినట్లు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఎంపీలు, మంత్రులను ఉద్దేశించి 'వాడు, వీడు' అని సంబోధిస్తే తిరిగి తాము మాట్లాడలేమా అని కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రశ్నించారు. మత్స్యకారులకు న్యాయం చేసంది టీడీపీనే: సత్య మత్స్యకారులకు న్యాయం చేసింది టీడీపీనే అని మారిటైమ్ బోర్డు చైర్మన్ సత్య తెలిపారు. వేట నిషేధ సమయంలో రూ.20 వేలు ఇస్తున్నామని చెప్పారు. పరిశ్రమలు పెట్టి ఉపాధి కల్పించాలనుకునే వారిని భయపెట్టేలా జగన్ మాటలు ఉన్నాయని విమర్శించారు. కమీషన్ల కోసమే జగన్ పరిశ్రమలకు శంకుస్థాపనలు చేశారని ఆరోపించారు. ప్రధాని సూచనల మేరకే సాగర్ డిఫెన్స్ సంస్థను జువ్వలదిన్నెలో ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. మత్స్యకారుల మధ్య గొడవలు సృష్టించేందుకే జగన్ విమర్శలు చేస్తున్నారని సత్య వ్యాఖ్యానించారు.

## రూ. 3. 90 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

**ఏప్రిల్ 16 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ధర్మవరం పట్టణానికి చెందిన రామలక్ష్మమ్మకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) కింద అత్యధికంగా రూ. 3.90 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి. గురువారం ధర్మవరం బీజేపీ నేత హరీష్ బాబు, ఎన్డీఏ కార్యాలయంలో రామలక్ష్మమ్మకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా రామలక్ష్మమ్మ కూటమి ప్రభుత్వానికి, మంత్రి సత్య కుమార్ యాదవ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



క్రైం కౌంటర్ సినిమా

శుక్రవారం 17 ఏప్రిల్ 2026



# అదంతా అబద్ధం..

## చక్రీ చనిపోవడానికి కారణం ఇదే..

ప్రముఖ సంగీత దర్శకుడు, గాయకుడు రఘు కుంచె ఇటీవల ఓ ప్రత్యేక ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అనేక ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. అలాగే దివంగత సంగీత దర్శకుడు చక్రి మరణం, సినీ పరిశ్రమలో తన ప్రయాణం గురించి ఆసక్తికరమైన విషయాలను తెలిపారు. చక్రి గారితో తన బంధం గురించి మాట్లాడుతూ, దర్శకుడు పూరి జగన్నాథ్ తన కెరీర్‌లో కీలక పాత్ర పోషించారని రఘు కుంచె వివరించారు. పూరి సలహా మేరకే చక్రి తనకు పాటలు పాడే అవకాశం ఇచ్చేవారని తెలిపారు. ఉదాహరణకు, నేనింతే చిత్రంలోని "ఓ నో నో నో" పాటను చక్రి గారు మొదట కార్తీక్‌తో పాడిద్దాం అనుకున్నప్పటికీ, పూరి జగన్నాథ్ తన గొంతులోని ప్రత్యేకమైన ఎనిక్ ఫీల్‌ను గుర్తించి తనకు అవకాశం ఇప్పించారని రఘు గుర్తుచేసుకున్నారు. అలాగే, రవితేజ నటించిన కృష్ణ సినిమాలో "తరత్తా ఎత్తుకుపోతా" పాటను పాడే అవకాశం తనకు చక్రి గారు కల్పించారని, వి.వి.వినాయక్ తన బావ గారు అయినప్పటికీ, ఆ బంధుత్వాన్ని ఎప్పుడూ తన కెరీర్ కోసం వాడుకోలేదని రఘు కుంచె స్పష్టం చేశారు.సినీ పరిశ్రమలోని డైనమిక్స్ గురించి మాట్లాడుతూ, కేవలం పరిచయాలు, బంధుత్వాలు కాకుండా ప్రతిభ, అదృష్టం కీలకమని రఘు అభిప్రాయపడ్డారు. తన దృష్టిలో, సినీ పరిశ్రమలో విజయం 80 శాతం అదృష్టంపై, 20 శాతం ప్రతిభపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. పూరి జగన్నాథ్ దేవుడు చేసిన మనుషులు చిత్రానికి తనను సంగీత దర్శకుడిగా నియమించినప్పుడు, రవితేజ, భోగవల్లి ప్రసాద్ వంటి వారి ఆమోదం తీసుకున్న తర్వాతే నిర్ణయం ప్రకటించారని తెలిపారీ. ఇంటర్వ్యూలో అత్యంత సున్నితమైన అంశం, దివంగత సంగీత దర్శకుడు చక్రి మరణం గురించి రఘు కుంచె వివరించారు.చక్రి మరణంపై అతను విపరీతంగా తాగి చనిపోయాడు అని ప్రచారంలో ఉన్న రూమర్లను ఆయన తీవ్రంగా ఖండించారు. చక్రి అద్భుతమైన వ్యక్తి అని, తన ఆఫీసును చక్రి సత్రంగా మార్చి, నిత్యం 30 నుండి 50 మందికి భోజనాలు పెట్టేవారని, ఎవరినీ ఖాళీ కడుపుతో పంపించేవారు కాదని రఘు తెలిపారు. చక్రి మరణానికి కారణం అధిక మద్యపానం కాదని, ఇర్రెగ్యులర్ హ్యాబిట్స్, ఫుడ్ కంట్రోల్ లేకపోవడం, తీవ్రమైన పని ఒత్తిడి, నిద్రలేమి, ఆఖరికి తీవ్రమైన ఒత్తిడే ఆయన ఆరోగ్యం క్షీణించడానికి ప్రధాన కారణమని రఘు కుంచె స్పష్టం చేశారు. ఆయన చివరి రోజుల్లో శ్వాస సమస్యలతో తీవ్రంగా బాధపడ్డారని, రెండు అడుగులు వేయడానికే ఆయాసపడేవారని, చికిత్సకు శరీరం సహకరించని పరిస్థితికి చేరుకుందని వివరించారు. చక్రి మంచితనం, ఇతరులకు సమయం కేటాయించడం, తన ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడమే ఆయన అకాల మరణానికి కారణమై ఉండొచ్చని రఘు ఆవేదన వ్యక్తం చేశారు. ఒత్తిడి చాలా ప్రమాదకరమని, ప్రతి చిన్న విషయాన్ని సీరియస్‌గా తీసుకోకూడదని సలహా ఇచ్చారు.



# కర్రీలో కరివేపాకు వేసేముందు ఈ నిజాలు తెలుసుకోండి..

మన వంటింట్లో కరివేపాకు లేని తాలింపు ఉండదు. కేవలం రుచి కోసం మాత్రమే కాకుండా జుట్టు ఆరోగ్యానికి, కంటి చూపుకు కరివేపాకు ఎంతో మేలు చేస్తుందని మనందరికీ తెలుసు. అయితే ఆరోగ్యానికి అమృతం లాంటి కరివేపాకు కూడా అందరికీ మంచిది కాదని మీకు తెలుసా..? కొన్ని రకాల ఆరోగ్య సమస్యలు ఉన్నవారు కరివేపాకును అధికంగా తీసుకుంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం.

లో-షుగర్

కరివేపాకు రక్తంలోని చక్కెర స్థాయిలను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తుంది. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు మేలు చేసినప్పటికీ, ఇప్పటికే రక్తంలో చక్కెర తక్కువగా ఉన్నవారు దీనిని అధికంగా తింటే హైపోగ్లైసీమియా బారిన పడే ప్రమాదం ఉంది. దీనివల్ల తల తిరగడం, నీరసం, అలసట వంటి సమస్యలు తలెత్తుతాయి.

అలర్జీ సమస్యలు

కొంతమందికి కొన్ని రకాల ఆకులు లేదా సుగంధ ద్రవ్యాల వల్ల అలర్జీ ఉంటుంది. కరివేపాకు తిన్నప్పుడు చర్మంపై దద్దుర్లు రావడం, వాపు రావడం లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలగడం వంటి లక్షణాలు కనిపిస్తే.. వెంటనే దానిని తినడం ఆపివేయాలి.

గర్భిణీలు - పాలిచ్చే తల్లులు

గర్భధారణ సమయంలో, పాలిచ్చే తల్లులలో హార్మోన్ల మార్పులు అధికంగా ఉంటాయి. ఈ సమయంలో కరివేపాకు రసం లేదా పొడిని అధిక మోతాదులో తీసుకోవడం వల్ల వాంతులు, జీర్ణక్రియలో అసమతుల్యత ఏర్పడే అవకాశం ఉంది. కాబట్టి గర్భిణీలు మితంగా తీసుకోవడం ఉత్తమం.

కిడ్నీ సమస్యలు ఉన్నవారు

కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారు లేదా డయాలసిస్ చేయించుకుంటున్న వారు తమ ఆహార విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. కరివేపాకులో ఉండే కొన్ని రకాల పోషకాలు కిడ్నీ వ్యాధిగ్రస్తులపై ప్రభావం చూపవచ్చు. కాబట్టి వీరు కరివేపాకును



డైట్‌లో చేర్చుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం తప్పనిసరి.

జీర్ణ సంబంధిత అల్సర్లు

సాధారణంగా కరివేపాకు జీర్ణక్రియకు మేలు చేస్తుంది. కానీ కడుపులో అల్సర్లు లేదా తీవ్రమైన ఇన్ఫ్లమేటరీ సమస్యలు ఉన్నవారు పచ్చి కరివేపాకును నమలడం వల్ల కడుపులో మంట లేదా ఇబ్బంది కలగవచ్చు.

ఏదీ అతిగా వద్దు

కరివేపాకులో విటమిన్-ఎ, కాల్షియం, ఐరన్ వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. అయితే అతి సర్వత్ర వర్జయేత్ అన్నట్లుగా.. అమృతం కూడా అతిగా తీసుకుంటే విషంగా మారుతుంది. కాబట్టి ఆరోగ్యవంతులు కూడా కరివేపాకును పరిమితంగా తీసుకుంటూ ఆరోగ్య ప్రయోజనాలను పొందాలి

# మీ ఇంట్లో జామ చెట్టు ఉందా..? ఈ రహస్యం తెలిస్తే నోరెళ్లబెడతారు..



మన పెరట్లో కనిపించే జామ చెట్టు కేవలం రుచికరమైన పండ్లనే కాదు, అమూల్యమైన ఔషధ గుణాలున్న ఆకులను కూడా అందిస్తుంది. ఖరీదైన మందులు, మౌత్ వాష్‌లకు బదులుగా రోజుకు రెండు జామ ఆకులను నమలడం వల్ల నోటి ఆరోగ్యం నుండి డయాబెటిస్ నియంత్రణ వరకు ఎన్నో లాభాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం.నోటి ఆరోగ్యం: సహజసిద్ధమైన మౌత్ వాష్

నోటి దుర్వాసన, చిగుళ్ల వాపు, పంటి నొప్పితో బాధపడేవారికి జామ ఆకులు ఒక వరం. వీటిలోని యాంటీ బాక్టీరియల్ గుణాలు నోటిలోని బ్యాక్టీరియాను చంపేస్తాయి. చిగుళ్ల నుండి రక్తం కారడం, వాపు ఉన్నప్పుడు లేత జామ ఆకులను నమలడం వల్ల తక్షణ ఉపశమనం లభిస్తుంది.

జీర్ణక్రియకు డిటాక్స్ ఏజెంట్

జామ ఆకులను నమలడం వల్ల వచ్చే రసం మీ జీర్ణవ్యవస్థను శుద్ధి చేస్తుంది. ఇది గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గించడమే కాకుండా, శరీరంలోని హానికరమైన వ్యర్థాలను బయటకు పంపుతుంది.మధుమేహ నియంత్రణ

శాస్త్రీయ పరిశోధనల ప్రకారం.. జామ ఆకుల సారం రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా నిరోధిస్తుంది. ముఖ్యంగా భోజనం తర్వాత గ్లూకోజ్ స్థాయిలను అదుపులో ఉంచడానికి ఇది సహాయపడుతుంది.

బరువు తగ్గడం - మెరిసే చర్మం

కొవ్వు నిరోధకం: కార్బోహైడ్రేట్లు చక్కెరగా మారి శరీరంలో కొవ్వుగా పేరుకుపోకుండా జామ ఆకులు అడ్డుకుంటాయి. ఇది బరువు తగ్గాలనుకునే వారికి గొప్ప చిట్కా. వీటిలోని విటమిన్-సి, యాంటీఆక్సిడెంట్లు చర్మంపై ముడతలను తగ్గించి, సహజమైన మెరుపును అందిస్తాయి.

వాడే విధానం - జాగ్రత్తలు

రోజుకు 2 నుండి 3 లేత జామ ఆకులను శుభ్రంగా కడిగి నమలడం సరిపోతుంది. అయితే గర్భిణీ స్త్రీలు లేదా ఇతర తీవ్రమైన అనారోగ్య సమస్యలకు మందులు వాడుతున్న వారు, వీటిని వాడే ముందు ఖచ్చితంగా వైద్యుడిని సంప్రదించాలి. అతి తక్కువ ఖర్చుతో, సహజసిద్ధంగా మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి రోజువారీ అలవాట్లలో జామ ఆకులను చేర్చుకోవడం ఒక ఉత్తమ మార్గం.

# సీఎస్‌కే వర్సెస్ ఆర్సీబీ.. 'దోశ, ఇడ్లీ' పాటపై చెన్నై ఫైర్..

ఐపీఎల్ 2026లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు , చెన్నై సూపర్ కింగ్స్ జట్ల మధ్య మైదానంలోనే కాదు, ఇప్పుడు మైదానం వెలుపల కూడా యుద్ధం మొదలైంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగిన మ్యాచ్ సందర్భంగా హోస్ట్ టీమ్ డీజే వ్యవహరించిన తీరుపై చెన్నై సూపర్ కింగ్స్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. దక్షిణాది సంస్కృతిని, ముఖ్యంగా తమిళనాడు అస్తిత్వాన్ని కించపరిచేలా పాటలు ప్లే చేశారంటూ నేరుగా బీసీసీఐ కి ఫిర్యాదు చేసింది.

అసలేం జరిగింది? వివాదానికి కారణమేంటి?

ఏప్రిల్ 5న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఆర్‌సీబీ, సీఎస్‌కే జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఈ సందర్భంగా స్టేడియంలోని డీజే "దోశ, ఇడ్లీ, సాంబార్, చట్నీ చట్నీ" అనే పాటను ప్లే చేశాడు. సోషల్ మీడియాలో సౌత్ ఇండియన్లపై మీమ్స్ వేయడానికి ఎక్కువగా ఉపయోగించే ఈ పాటను ప్లే చేయడం తమ ప్రాంతీయ అస్తిత్వాన్ని, తమిళ సంస్కృతిని కించపరచడమేనని చెన్నై సూపర్ కింగ్స్ భావిస్తోంది. ఇది ఒక వర్గాన్ని కించపరిచేలా ఉందని, మంచి పద్ధతి కాదని సీఎస్‌కే తన ఫిర్యాదులో






పేర్కొంది.

ప్లేయర్లపై అనుచిత వ్యాఖ్యలు

కేవలం పాటలు మాత్రమే కాకుండా, చెన్నై ప్లేయర్లు అవుట్ అయినప్పుడు డీజే మైక్‌లో చేసిన వ్యాఖ్యలు కూడా వివాదాస్పదంగా మారాయి. ప్రత్యర్థి జట్టు ఆటగాళ్లను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం క్రీడా స్ఫూర్తికి విరుద్ధమని సీఎస్‌కే మేనేజింగ్ డైరెక్టర్ కాశీ విశ్వనాథన్ మండిపడ్డారు. "సాధారణంగా హోమ్ టీమ్ డీజేలు తమ జట్టుకు మద్దతు ఇస్తారు, కానీ ఇక్కడ ప్రత్యర్థి ఆటగాళ్లను కించపరిచేలా వ్యవహరించారు. దీనిపై బీసీసీఐకి లేఖ రాశాం" అని ఆయన స్పష్టం చేశారు.

పాత గొడవలే మళ్ళీ మొదలయ్యాయా?

ఈ వివాదానికి 2025లో జరిగిన ఒక సంఘటనతో లింక్ ఉంది. అప్పట్లో ఆర్‌సీబీ ప్లేయర్ జితేష్ శర్మ ఇదే పాటను పాడుతూ ఒక వీడియో చేయగా, దానికి కౌంటర్‌గా చెన్నై డీజే కూడా గతంలో సెటైర్లు వేశాడు. అయితే ఆ తర్వాత సీఎస్‌కే మేనేజ్‌మెంట్ తమ స్టాఫ్‌ను నియంత్రించిందని, ఎవరినీ కించపరచవద్దని ఆదేశాలు జారీ చేశామని విశ్వనాథన్ గుర్తు చేశారు. తాము గౌరవప్రదంగా ఉంటున్నా, ఆర్సీబీ డీజే మాత్రం మళ్ళీ పాత గొడవలను రేపారని సీఎస్‌కే వర్గాలు అంటున్నాయి.

ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ స్పందన

ఈ వ్యవహారంపై ఐపీఎల్ ఉన్నతాధికారి ఒకరు స్పందిస్తూ.. సీఎస్‌కే నుంచి మాకు ఫిర్యాదు అందిందని, ప్రస్తుతం ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ ఈ విషయాన్ని పరిశీలిస్తోందని తెలిపారు. స్టేడియాల్లో వినోదం పేరుతో ప్రాంతీయ వివక్షను ప్రోత్సహించేలా పాటలు ఉండకూడదన్న నిబంధనలను గుర్తు చేస్తున్నారు. ప్రస్తుతం ఆర్‌సీబీ వరుస విజయాలతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉండగా, సీఎస్‌కే మాత్రం 5 మ్యాచ్‌ల్లో 2 విజయాలతో 8వ స్థానంలో ఉంది. ఈ రసవత్తర పోరు ఇప్పుడు బీసీసీఐ కోర్టుకు చేరింది.

Published & Owned by katikala Vara Prasad, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.AP-522006.published at D.no465 Le out no2,Dodleru Road.Ysr Jagananna colony,Krosuru,Guntur AP-522410, Chief Editor Katikala Vara Prasad Reg No's: RNI APTEL/2015/62250, APTEL/25/A2478 & APTEL/25/A2844,APTEL/25/A2843, Ph:9849707349 .
email:kvp6858@gmail.com, website :www.crimecounter.In